
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 9 ఆగస్టు 2025 | 15 పేజీలు

# అనుబంధం..
# ఆప్యాయతల కలయిక





సూర్య, కాల్వశ్రీరాంపూర్

అన్నదమ్ములతో తోబుట్టువులకు ఉన్న అనుబంధం, ఆప్యాయతను చాటుకునే సమయం... ఆడబిడ్డల రాకతో ప్రతి ఇంట.. ఆనందాల పంట పండే రోజు... ఈ ఆచారం ఇప్పుడు వచ్చింది కాదు.. పురాణాల నుంచి రాఖీ పౌర్ణమికి ఎంతో విశిష్టత ఉంది.. శశిదేవి- ఇంద్రుడి నుంచి ద్రౌపతి- శ్రీకృష్ణుడి వరకు దేవదేవతలు సైతం అన్నాచెల్లెళ్ల.. అక్క తమ్ముళ్ల ఆప్యాయతను చాటుకున్నవారే... ఎంత దూరం ఉన్న రాఖీ పండుగ వచ్చిందంటే తమ అన్న తమ్ముళ్ల వద్ద అక్క చెల్లెలు వాలిపోవాల్సిందే. ఎన్ని మనస్పర్థలు ఉన్నా సరే.. చెమ్మగిల్లిన కళ్ళతోనైనా తోబుట్టుకు రాఖీ కట్టాల్సిందే.. బలపడుతున్న బంధాలకు రాఖీ సాక్షంగా నిలుస్తుంది.. తోబుట్టువుల ప్రేమానురాగాలను పంచుతోంది..

2లో

- అన్నదమ్ములకు తోబుట్టువుల ప్రేమానురాగాలు.
- ఆడబిడ్డల రాకతో ప్రతీ ఇంట.. ఆనందాల పంట.
- పురాణాల నుంచి రాఖీ పౌర్ణమికి విశిష్టత.
- శశిదేవి- ఇంద్రుడు, ద్రౌపతి- శ్రీకృష్ణుడి వరకు.
- బలపడుతున్న బంధాలకు సాక్ష్యం 'రాఖీ'.
- నేడే రాఖీ పౌర్ణమి వేడుకలు.

### వ్యవసాయ రంగంలో కరీంనగర్ జిల్లాకు
## రెండు జాతీయస్థాయి అవార్డులు కైవసం

- వ్యవసాయ శాఖలో కలెక్టర్‌కు
- మత్స్య సంపద అభివృద్ధిలో మత్స్యశాఖకు అవార్డులు

సూర్య కరీంనగర్ ప్రతినిధి

వ్యవసాయ, మత్స్యశాఖ అభివృద్ధికి గాను జిల్లాలో చేపడుతున్న వివిధ కార్యక్రమాలకు జాతీయస్థాయిలో రెండు అవార్డులు వచ్చాయి."ఇండో అగ్రి", "సస్టైన బిలిటీ మ్యాటర్స్" సంస్థల ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో నిర్వహించిన "సస్టైనబుల్ అగ్రికల్చర్ సమ్మిట్"లో ఈనెల 7న జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తరపున జిల్లా అధికారులు ఈ అవార్డులు అందుకున్నారు. రైతు సంక్షేమం కోసం సుస్థిర వ్యవసాయ విస్తరణ కార్యక్ర మాలను జిల్లాలో విజయవంతంగా అమలు చేస్తున్నందుకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి ఈ అవార్డు దక్కింది.దేశవ్యాప్తంగా ఈ అవార్డుకు ఇద్దరు కలెక్టర్లు మాత్రమే ఎంపికయ్యారు. పంజాబ్ రాష్ట్రం ఫిరోజ్ పూర్ కలెక్టర్, కరీంనగర్ కలెక్టర్ ఎంపిక య్యారు.మత్స్య సంపద అభివృద్ధికి, మత్స్యకారుల సంక్షేమానికి కరీంనగర్ జిల్లాలో అవలంబి స్తున్న వివిధ పద్ధతులకు గాను జిల్లా మత్స్య శాఖకు మరో అవార్డు అందింది.వ్యవసాయ (మిగతా 2లో)



### కాళ్లపారాణి ఆరక ముందే
## కానరాని లోకాలకు

- రోడ్డు ప్రమాదంలో నవ వధువు అఖిల దుర్మరణం
- చొప్పదండి మండలం రుక్మాపూర్‌లో విషాదం



సూర్య, చొప్పదండి

పెళ్లై 48 గంటలు కూడ గడవలేదు. కాళ్ళ పారాణి సైతం ఇంకా ఆరనే లేదు. అంత లోనే అంతులేని విషాదం నెలకొంది. బైక్‌పై నూతన వధూవరులు వెళు తుండగా రోడ్డు ప్రమాదం జరిగింది. భర్త కళ్ల ముందే భార్య దుర్మరణం చెందింది. ఈ దుర్ఘటన శుక్రవారం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్‌లో జరిగింది. వివరాల్లోకి వెళ్తే చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామానికి చెందిన (మిగతా 2లో)

## క్రిటికల్ కేర్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి

- సీజనల్ వ్యాధులు, పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండండి
- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

సూర్య-గోదావరిఖని

2లో






# అనుబంధం.. ఆప్యాయతల కలయిక

**సూర్య కాల్వశ్రీరాంపూర్**

**- తోబుట్టువుల మేలుకోరే పండుగ.**

తోడబుట్టిన అన్నా తమ్ముళ్లు జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షిస్తూ అక్కా చెల్లెళ్లు కోరుకునే పండుగగా రాఖీ పౌర్ణమికి పేరు ఉంది. ప్రతి ఏటా శ్రావణమాస పౌర్ణమి రోజున మనస్ఫూర్తిగా అన్న తమ్ముళ్లను దీవిస్తూ.. ఆనందోత్సవాల మధ్య చేతికి "రక్షా" కట్టి, నుదుట తిలకం దిద్ది, సీట్లు తినిపించి జీవితాన్ని ఆనందంగా గడపాలని సోదరీమణులు కోరుకుంటారు. సనాతన ధర్మం నుండి నేటి వరకు అన్నాతమ్ముళ్ల అక్కాచెల్లెళ్ల మధ్య ప్రేమానురాగాలను పంచే బంధమే రక్షాబంధన్. పల్లెలు, పట్టణాలు, నగరాలు కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఎక్కడ ఉన్న బారతీయులంతా రాఖీ రోజు ఎప్పుడు ఉంది.. అంటూ క్యాలండర్ తిరగేస్తారు. రక్త సంబంధం ఉన్నా, లేకున్నా అన్నా చెల్లెళ్ళుగా, అక్కా తమ్ముళ్ళుగా బంధాలని పంచి పెంచే పండుగ రాఖీ పండుగ.

**- నేను నీకు రక్ష.. నీవు నాకు రక్ష.**

కుల మతాలకతీతంగా చేసుకునే వేడుక ఇది. నువ్వే నాకు రక్ష... నేను నీకు రక్ష అంటూ... ఎల్లలు ఎరుగని వాత్సల్యం, అనురాగం, ఆప్యాయతతో కలకాలం చల్లగా ఉండాలని కోరుకుంటూ.. ప్రతీ సోదరి తన రక్త సంబంధాన్ని, రక్షా బంధనంతో ముడి వేస్తూ కోరుకుంటుంది. సోదరుడి మణికట్టుపై సోదరి కట్టే రక్షా బంధన దారాలు అనురాగాలు, ఆప్యాయతా కుసుమాలు వికసించి, వాత్సల్య పరిమళాలు వెదజల్లుతాయి. అడుగడుగున ఆనందం పంచే రక్షాబంధన్ వేడుకలను చెల్లెల ను ఆటపట్టించే అన్నయ్యలు, తమ్ముళ్లతో తమాషా చేసే అక్కయ్యలు ఉంటారు. మహిళలంతా సోదరులకు, సోదర సమానులు కు రాఖీ కట్టి సోదరులకు ఆశీర్వాదం అందజేసి, సోదరులు అందజేసిన తాంబూలాలు స్వీకరించి, నేను నీకు రక్ష, నీవు నాకు రక్ష అంటూ రక్షాబంధన్ వేడుకలను ఘనంగా జరుపుకుంటారు.

**- మహా భారతంలోనూ రాఖీ.**

రాఖీ పండుగ ఈ నాటిది కాదు.. దీని మూలం మహా భారతంలోనూ ఉంది. శ్రీ క్రుష్ణునికి శ్రుత దేవి అనే మేనత్త ఉండేది. ఆమెకు "శిశు పాలుడు" అనే వికృతమైన పిల్లవాడు పుట్టాడు. ఎవరి చేతి తగిలి తే అతను సాధారణంగా మారిపోతాడో అతని చేతిలోనే శిశుపాలుడు మరణిస్తాడని అప్పటి పెద్దలు చెబుతారు. ఒక రోజు శ్రుతదేవి ఇంటికి శ్రీ క్రుష్ణుడు వచ్చాడు. అతని చేతిలోనే శిశుపాలుని ఉంచగానే చక్కటి పిల్లవాడిగా మారిపోయాడు. పిల్లవాడు మామూలు రూపానికి వచ్చాడని మొదట సంతోషించినా, అతని చావు శ్రీ క్రుష్ణుని చేతిలో ఉందని తెలిపోవడంతో శ్రుత దేవి భయపడి పోయింది. శిశుపాలుడు "చేది" అనే రాజ్యానికి వారసుడయ్యాడు. ఒక రాజ్యానికి రాజు అయినా ఎంతో దుర్మార్గంగా ప్రవర్తించేవాడు. శిశుపాలుని వంద తప్పులు పూర్తవడంతో తన సుదర్శన చక్రంను వదులుతాడు శ్రీ కృష్ణుడు. ఆ క్రమంలో శ్రీ క్రుష్ణుని వేలు కూడా కాస్త తెగుతుంది. అక్కడ ఉన్న ద్రౌపది తన చీర కోంగును చించి శ్రీ క్రుష్ణుని వేలుకు రక్షగా చుట్టింది. నన్ను అన్నగా భావించి ఆదుకున్నావు కాబట్టి నీకు ఎలాంటి ప్రమాదం వచ్చినా నన్ను తలుచుకో..! వెంటనే నిన్ను ఆదుకుంటాను అని అభయమిచ్చాడు శ్రీ క్రుష్ణుడు. ఈ సంఘటనే రక్షా బంధనానికి నాంది గా నిలిచింది. అప్పటి నుండి శ్రావణ మాసంలో వచ్చే పౌర్ణమి రోజున అక్కా చెల్లెళ్ళంతా, తన అన్న దమ్ములకు రాతిని కడుతారు. అందుకు బదులుగా వాళ్ళని జీవితాంతం కంటికి రెప్పలా కాపాడుకుంటానని వాగ్దానం చేస్తారు సోదరులు. ఇంకా రాఖీ ప్రస్తావన అనేక సందర్భాలలో, పురాణాలలో ఉంది. దేవదానవ యుద్దంలో ఇంద్రుడికి విజయం కలగాలని శచీదేవి రక్షను కడుతుంది. అలెగ్జాండర్ పురుషోత్తముని తో దండయాత్ర చేసే సమయంలో పురుషోత్తముని ధైర్య సాహసాల గురించి తెలుసుకున్న అలెగ్జాండర్ భార్య రుక్సానా తన భర్త క్షేమం కోరి పురుషోత్తమునికి రాఖీ కడుతుంది. ఈ కారణంగానే యుద్దంలో ఓడిన అలెగ్జాండర్ ను చంపకుండా వదిలేస్తాడు పురుషోత్తముడు. పురాణ కాలంలో రాజులు ఏదైనా యుద్దానికి వెళ్ళేముందు, ఏదైనా కార్యంను తల పెట్టే ముందు, రక్షను కట్టించుకొని కార్యాన్ని ప్రారంభించి విజయాన్ని పొందేవారు. రాఖీ పౌర్ణమి రోజు కట్టే రక్ష లో అసామాన్యమైన శక్తి ఉంటుందని ఆనాటి నుండి నేటి వరకు ప్రజల ప్రగాఢ విశ్వాసం.

**- పురాణాలలోనూ రక్షాబంధన్ విశిష్టత.**

పురాణాలు చెప్పిన సాంప్రదాయం ప్రకారం పొద్దున్నే లేచి, తలంటు స్నానం చేసి, రక్షను పూజించాలి. ఆ తరువాత అన్నదమ్ములకు నుదుటిన తిలకం దిద్ది శ్రావణ పౌర్ణమి రోజు మధ్యాహ్నం సమయంలో రాఖీని కట్టాలని శాస్త్రాలు చెపుతున్నాయి. ఆ తర్వాత నోరు తీపి చేయడం సంప్రదాయం. మనం చేసే ప్రతి పనికి కర్మ సాక్షి ఆ సూర్య నారాయణుడు. మధ్యాహ్నం వేళ ఆ సూర్య నారాయణుని కిరణాల తాకిడి ఎక్కువగా ఉంటుంది. అంతటి తేజస్సు ఆ రాఖీలో ఇమిడి ఉంటుందని, ఆ సమయంలోనే రాఖీని కట్టించుకోవాలన్నది శాస్త్రం చెపుతుంది. పెళ్లయిన ఆడపడుచులు తమ పుట్టింటికి వెళ్ళి సోదరులకు రాఖీ కట్టడం మన సంప్రదాయంలో ఆచారంగా వస్తుంది.

**- మరుపు రాని.. మరువలేని రాఖీ.**

దూర ప్రాంతాల్లో ఉన్న రావడానికి వీలుగాని సోదరీమణులు రాఖీలను కొరియర్, పార్సిల్, పోస్టుల ద్వారా పంపిస్తూ దగ్గరలో ఉన్న వారితో రాఖీలు కట్టించి వారి అన్నాచెల్లెల ఆప్యాయతను పంచుకుంటున్నారు. ఉద్యోగ, ఇతర కారణాల దృష్ట్యా రావడానికి వీలు లేని సోదరీమణులు పంపిన రాఖీ ని సోదరులకు ఫోన్ చేసి అన్నా రాఖీ పంపా.. కట్టుకోమని ఆనందాన్ని వ్యక్తం చేస్తుంటారు. భారతదేశం సాంప్రదాయం, పురాణాల విశిష్టతను మరిచిపోకుండా భారతదేశ స్త్రీలంతా ఈ రాఖీ వేడుకను పండుగల జరుపుకోవడం దేశ ఔన్నత్యానికి ప్రతీకగా నిలుస్తుంది.

**- పాశ్చాత్య ధోరణులకు అనుగుణంగా.**

మారుతున్న పాశ్చాత్య ధోరణులకు అనుగుణంగానే రాఖీ పండుగలోనూ మార్పులు సంతరించుకుంటున్నాయి. గతంలో కరోనా సమయంలో అక్క చెల్లెలు తమ సోదరులకు శానిటైజర్ లు, మాస్కులు ఇలా విభిన్నమైన రీతుల్లో హెల్మెట్స్ లను పంపించి వార్తల్లో నిలిచారు. దూర ప్రాంతాల్లో ఉన్నవారికి ముందుగానే రాఖీని పోస్టులో పంపుతున్నారు వారి సంక్షేమం భద్రతను కోరుతూ సందేశాన్ని పంపుతున్నారు. మార్కెట్లో వందల కొద్ది కొత్త కొత్త రకాల రాఖీలు దర్శనం ఇస్తున్నాయి. నూతన రాఖీల కొనుగోలుపై మహిళలు ఆసక్తి చూపుతున్నారు.

## రాఖి పండుగ వస్తే చెప్పలేని ఆనందం.

**- డొంకెన విజయ, మాజీ సర్పంచ్, కునారం**

ఆడపడుచులకు రాఖీ పండుగ వచ్చిందంటే ఎంతో చెప్పలేని ఆనందం. రక్షాబంధన్ పండుగ ఆడపడుచులకు ప్రత్యేకం. సోదరులకు రాఖీ కట్టే రోజు కోసం ఎదురు చూస్తాం. అన్నదమ్ముల ఇంటికి వెళ్లడం లేదా వారే ఇంటికి వచ్చి ఎంతో సంతోషంగా రాఖీని కట్టించుకుంటారు. అన్నా చెల్లెల అనుబంధానికి రాఖీ పండగ ప్రతీకగా నిలుస్తుంది. రాఖీ పౌర్ణమి సోదర, సోదరీ మణుల్లో ఆనందాలు నింపే రోజు. అన్నా చెల్లెలు ఎల్లలు దాటి విదేశాల్లో ఉన్నప్పటికీ రాఖీతో అనుబంధాలు బలపడతాయి.

## వ్యవసాయ రంగంలో కరీంనగర్ జిల్లాకు 2 జాతీయస్థాయి అవార్డులు కైవసం

(మొదటి పేజి తరువాయి)

శాఖకు వచ్చిన అవార్డును జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రా%శీ% కోఆర్డినేటర్ నీలం వెంకటేశ్వర్ రావు, మత్స్యశాఖకు వచ్చిన అవార్డును జిల్లా మత్స్యశాఖ అధికారి డాక్టర్ విజయభారతి న్యూఢిల్లీలో జిల్లా కలెక్టర్ తరఫున అందుకున్నారు. సుస్థిర వ్యవసాయ విస్తరణ కోసం జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టి విజయవంతమైన కార్యక్రమాల్లో కొన్ని..

- ఎరువులకు ప్రత్యామ్నాయంగా జిల్లాలో 11652 హెక్టార్లలో పచ్చిరొట్ట సాగు. ఈ విధానం ద్వారా సుమారు 13 10 టన్నుల యూరియా ఆదా అయింది
- నేరుగా వరివిత్తే పద్ధతి ద్వారా జిల్లాలో సుమారు 27 వేల హెక్టార్లలో వరి సాగు. ఈ విధానం ద్వారా కూలీలకు కొరత అధికమించడంతోపాటు హెక్టారుకు పదివేల రూపాయలు రైతుకు ఆదా.
- నూతన వరి వంగడాల పరిచయం
- భూమిలో సహజంగా భాస్వరం కలిగించే జీవన ఎరువుల వినియోగం. 12640 హెక్టార్లలో ఈ పద్ధతి ద్వారా సాగు.
- ఈ సాయం వాట్సాప్ గ్రూప్ ద్వారా రైతులకు సంపూర్ణ సమాచారం

**మత్స్య సంపద అభివృద్ధికి జిల్లాలో చేపడుతున్న కొన్ని చర్యలు..**

- కరీంనగర్ జిల్లాలో చెరువులు కుంటలు జలాశయాల్లో మత్స్య సంపద అభివృద్ధి.
-ఇతర జిల్లాల్లోని ప్రభుత్వ చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాలకు ఇక్కడి నుంచి సీడ్స్ ఎగుమతి
- మత్స్యకారుల అభివృద్ధికి చర్యలు
-ఎం జి ఎన్ ఆర్ ఈజీఎస్ లో భాగంగా చేపల కొలనుల ఏర్పాటు.
- స్వయం సహాయక సంఘాల సభ్యులకు చేప పిల్లల పెంపకంపై అవగాహన.

## క్రిటికల్ కేర్ ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి

**- సీజనల్ వ్యాధులు, పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండండి - పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**2 సూర్య-గోదావరిఖని:** అనారోగ్యం, గాయాలతో ఆసుపత్రిలో చేరిన రోగులకు వైద్యులు, నర్సులు, ఇతర ఆరోగ్య సంరక్షణ నిపుణుల బృందం 24 గంటలూ రోగిని పర్యవేక్షిస్తూ చికిత్స అందించే క్రిటికల్ కేర్ కు సంబంధించిన కొత్త భవనాన్ని సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన రామగుండం ప్రాంతంలో విస్తృతంగా పర్యటించారు. రామగుండం ప్రాథమిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అర్బన్ హెల్త్ సెంటర్, గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, తబిత ఆశ్రమం, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిర్మాణంలో ఉన్న క్రిటికల్ కేర్ భవన నిర్మాణ పనులను వెంటనే పూర్తి



చేయాలని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నిర్దేశించిన లక్ష్యం మేరకు క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఎన్.సి.డి సర్వే పకడ్బందీగా నిర్వహించి బీపీ, మధుమేహం ఉన్న వారికి అవసరమైన మందుల కిట్ అందించి మందులు వాడేలా రెగ్యులర్ ఫాలో అప్ చేయాలని సూచించారు. ఏఎన్ఎం, ఆశా కార్యకర్తల పనితీరు ప్రతివారం సమీక్షించాలని అన్నారు. పి.హెచ్.సి, అర్బన్ హెల్త్ సెంటర్ లలో ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ సేవలు, ప్రసవాలు పెంచాలని సూచించారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ మెరుగ్గా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆసుపత్రిలో సమస్యల పట్ల కమిటి ఏర్పాటు చేసి నివేదిక అందించాలని కలెక్టర్ తెలిపారు. సీజనల్ వ్యాధుల వ్యాప్తి వర్షాకాలంలో అధికంగా ఉంటుందని, తబిత ఆశ్రమంలో ఉన్న పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆశ్రమంలో ఏమైనా సమస్యలు ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకుని రావాలని చెప్పారు. రామగుండం నగర కార్పొరేషన్ లో పారిశుధ్య నిర్వహణ పట్ల కలెక్టర్ అధికారులతో చర్చించి వర్షాకాలం నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, సిజనల్ వ్యాధుల వ్యాప్తి జరగకుండా చూడాలని, నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వంటివి వేయాలని సూచించారు. కలెక్టర్ వెంట ఇక్కడి ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దయాల్ సింగ్, ఆర్.ఎం.ఓ డాక్టర్ రాజు, వైద్య అధికారులు డాక్టర్ అతుల్య, డాక్టర్ శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## కాళ్లపారాణి ఆరక ముందే కానరాని లోకాలకు

(మొదటి పేజి తరువాయి)

ముద్దసాని నర్సయ్య లత దంపతులకు ఒక కూతురు, ఒక కొడుకు ఉన్నారు. కూతురు ముద్దసాని అఖిల ఇటీవలే డిగ్రీ పూర్తి చేసింది. కాగా అఖిలకు వెల్గటూర్ మండలం లొత్తునూర్ కు చెందిన రాజుతో ఈ నెల 6న వివాహం జరిగింది. అయితే 8వ తేది శుక్రవారం అఖిల పీజీ సెట్ రాసేందుకు గాను భర్త రాజుతో కలిసి తిమ్మాపూర్ లోని ఒక ప్రయివేట్ కాలేజీకి వెళ్ళిం ది. పరీక్ష రాసి తిరిగి వస్తుండగా వెనుక నుండి అతి వేగంగా వచ్చిన ఒక లారీ వీరి బైక్ ను ఢీ కొట్టింది.దాంతో భార్యభర్తలు ఇద్దరూ రోడ్డు పై చెరో వైపు పడిపోగా అటుగా వస్తున్న మరో లారీ అఖిల తల పై నుండి వెళ్ళింది.ఈ ప్రమాదంలో అఖిల అక్కడికక్కడే మృతి చెందగా రాజు ప్రమాదం నుండి బయట పడ్డాడు.బుధవారం రంగ రంగ వైభవంగా పెళ్లై శుక్రవారం మృత్యు ఒడి లోకి చేరిన అఖిల మరణ వార్త రుక్మాపూర్ గ్రామంలో తీవ్ర విషాదం నింపింది.కూతురు పెళ్లి కోసం నర్సయ్య, లత దంపతులు ఇటీవలే కొంత భూమి అమ్మి పెళ్లి చేసినట్లు గ్రామస్తులు చర్చించడం కనిపించింది.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
శనివారం 9 ఆగస్టు 2025 

# అత్యవసర వినియోగానికి ఎరువుల గోదాం ఏర్పాటు

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా - 100 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో అపెరల్ పార్కులో అందుబాటులోకి**

**- జిల్లాలో రైతులకు సరిపడా ఎరువులు - ప్రారంభించిన కలెక్టర్, సిరిసిల్ల ఏ.ఎం.సీ చైర్ పర్సన్, డీఏఓ**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



జిల్లాలో అత్యవసర సమయంలో వినియోగిం చేందుకు ఎరువుల గోదాంను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపెరల్ పార్కులో 100 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఎరువుల గోదాంను ఏర్పాటు చేయగా, శుక్రవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, జిల్లా వ్యవసాయ అధి కారి అఫ్జల్ బేగంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. జిల్లాలో ఎప్పుడైనా.. ఎక్కడైనా అత్య వసర పరిస్థితిలో ఎరువులు కొరత ఏర్పడినప్పుడు అందజేసేందుకు ముందస్తుగా ఎరువుల గోదాం ఏర్పాటు చేసినట్లు వివరించారు. 100 మెట్రిక్ టన్నుల ఎరువులు బఫర్‌లో అందుబాటులో పెడతామని తెలిపారు.అనంతరం జిల్లా వ్యవ సాయ అధికారి అఫ్జల్ బేగం మాట్లాడారు. జిల్లాకు అవసరమైన ఎరువులు గతంలో కరీంన గర్, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల నుంచి మాత్రమే జిల్లాకు తెప్పిస్తున్నామని తెలిపారు. అత్యవసర సమయంలో ఎరువులు కావాల్సివస్తే ఇబ్బందులు ఎదురయ్యేవని గుర్తు చేశారు. ఈ ఇబ్బందులు అన్ని దూరం చేసేందుకు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రత్యేక చొరవతో అపెరల్ పార్కు లో 100 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఎరు వుల గోదాంను ఏర్పాటు చేయించారని వెల్లడిం చారు. జిల్లాలో ఎరువులకు కొరత లేదని రైతు లకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు.

## నిరుపేదల కుటుంబాల వైద్యానికి ఆసరాగా సీఎం సహాయనిధి

**- మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ**

**సూర్య. ఇల్లంతకుంట**



నిరుపేదల కుటుంబాల వైద్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఆసరాగా నిలుస్తుందని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారా యణ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో మండలం లోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే, నాయకులతో కలిసి అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెద్ద పీట వేస్తూ,పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. ఎమ్మెల్యే కు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డిలకు లబ్దిదారులు కృతజ్ఞ తలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, అనంతగిరి ముత్యాల పోచమ్మ తల్లి దేవస్థాన చైర్మన్ అంతగిరి, మాజీ ఎంపీపీ వూట్కూరి వెంకట రమణారెడ్డి,జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షు రాలు తీగల పుష్పలత, మానకొండూర్ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకన్న, మాజీ ప్యాక్ చైర్మన్ ఐ రెడ్డి మహేందర్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు అయ్యన్నగారి సత్యరెడ్డి, అల్లేపు రజినీకాంత్, మచ్చ రాజేశం, కేతిరెడ్డి వెంకట్ రెడ్డి, తిరుపతి, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ఎం.రాజు, బిగుళ్ల విజయ్, యాస తిరుపతి, కథ మల్లేశం, కడగండ్ల తిరుపతి, ఒగ్గు మధు, బల్ రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మహిళలు,సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బెజ్జంకి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎఎంసి వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్

**సూర్య తంగళ్ళపల్లి**



సారంపల్లి గ్రామంలో లబ్దిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ళ నర్సింగం గౌడ్.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మునిగెల రాజు,మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు గుగ్గిళ్ళ భరత్ గౌడ్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎగుర్ల ప్రశాంత్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుగ్గిళ్ళ రాములు, మాజీ ఉప సర్పంచ్ గుండి పర్శరాములు,మండల మైనారిటీ ప్రధాన కార్యదర్శి ఎండి .హనీఫ్, గడ్డమిది శ్రీనివాస్,ఆనందం,దేవదాస్, కిషన్, అభిషేక్, సంజయ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నానో యూరియాపై అవగాహన కల్పించిన మండల వ్యవసాయ అధికారి ప్రణీత

**సూర్య బోయినపల్లి**



ప్రాథమిక సహకార సంఘం, కోరేం, బోయినిపల్లి మండల కేంద్రంలోని ఎరువుల దుకా ణాల్లో రైతులను కలిసి నానో యూరియా ఉపయోగాలు వివరించడం జరిగింది. 500 మి.లీ.నానో యూరియా ఒక బస్తా యూరియాతో సమానం. ఇందులో 20 శాతం నత్రజని ఉంటుంది. నేల, గాలి, నీటి కాలుష్యము తగ్గించి, కీటకాల తెగుళ్ల ఉధృతిని తగ్గిస్తుంది.వరి, మొక్కజొన్న, ప్రత్తి పంటలలో 2వ, 3వ దఫలల్లో పై పాటుగా వేసే యూరియాని ఈ నానో యూరియా పూర్తిగా భర్తీ చేయగలదు. ఈ నానో యూరియాని పురుగుమందులతో కలిపి డ్రోన్ల ద్వారా పిచికారీ చేస్తే రైతుకు ఖర్చు తగ్గి, మరింత సమర్థవంతంగా పని చేస్తాయని మండల వ్యవసాయ అధికారిణి ప్రణీత తెలిపారు.వర్షాలు కురు స్తున్నప్పుడు ఎరువులు వేయడం కానీ, పిచికారీ చేయడం కానీ చేయకూ డదు అని రైతులకు సూచించారు.

## స్కూల్ ఆటోలు, పిల్లల భద్రతే ప్రథమ కర్తవ్యం

**- చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రమేష్**

**- చందుర్తి పోలీసుల ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు అవగాహన**

**సూర్య చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలో ఆటో,ట్రాలీ ఆటో డ్రైవర్లకు శుక్రవారం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కూల్ ఆటోలు, వాటిలో ప్రయాణించే విద్యార్థుల భద్రత, మోటార్ వాహనాల చట్టంలోని నిబంధ నలు, అధిక లోడ్ అధిక ప్రయాణికులను ఎక్కించడంపై ఉన్న నిషేధం గురించి డ్రైవర్లకు వివరించారు.ప్రమాదాలను నివారించడానికి పాటించా ల్సిన జాగ్రత్తలు, డ్రైవింగ్‌లో అప్రమత్తత అవసరం, వాహనాల ఫిట్‌నెస్ సర్టిఫికేట్, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ వంటి పత్రాలు ఎప్పుడూ సిద్ధంగా ఉంచుకోవాలని డ్రైవర్లకు సూచించారు. అదేవిధంగా స్కూల్ ఆటోలలో విద్యార్థుల సంఖ్యను పరిమితి కంటే ఎక్కువగా ఎక్కించరాదని, ప్రయాణం లో ఎటువంటి అజాగ్రత్త కలిగిన ప్రాణాలకు ముప్పు కలిగించవచ్చని హెచ్చరించారు. చిన్నారుల ప్రాణ భద్రత విషయంలో ఎటువంటి రాజీ ఉండదు. మీ జాగ్రత్త ఒక కుటుంబాన్ని సంతోషంగా ఉంచుతుంది" అన్నారు..ఓవర్‌లోడింగ్, అధిక వేగం వలన జరిగే ప్రమాదాలు క్షణాల్లో ప్రాణాలు తీస్తాయి. కాబట్టి నియమాలు కచ్చితంగా పాటించాలి అని డ్రైవర్ల కు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసు సిబ్బంది, ఆటో యూనియన్ ప్రతినిధులు, ఆటో డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## లబ్ధిదారుల ఇంటికి వెళ్లి రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఏఎంసీ చైర్మన్ ఎల్లేష్ యాదవ్

**సూర్య బోయినపల్లి**



తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డులు శుక్రవారం బోయిన్పల్లి మండల కేంద్రంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి రేషన్ కార్డు లు పంపిణీ చేయడం జరిగింది. చైర్మన్ మాట్లాడుతూ ప్రతి పథకం కాంగ్రె స్ ప్రభుత్వంలో నిరుపేద కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందన్నారు. కార్యక్ర మంలో ఏఎంసి చైర్మన్ బోయినిఎల్లేష్ యాదవ్, సంబ లక్ష్మిరాజం, పిట్టల రమేష్, నల్లమోహన్, ధ్యావ మహిపాల్ రెడ్డి, మ్యాన కరుణాకర్, పొత్తూరి మహేందర్, మొగులోజి శ్రీకాంత్, బోయిని పరశురాం, గుంటి జలంధర్, బోయిన మల్లేశం, మాడిశెట్టి పురుషోత్తం,నల్లగొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే 'కవ్వంపల్లి'కు రాఖీ కట్టిన కాంగ్రెస్ మహిళలు

**- ప్రేమానురాగలకు ప్రతీక రాఖీ పండగ**

**- మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి**

**సూర్య.ఇల్లంతకుంట**



మండలకేంద్రంలో రాఖీ పండగ ను పురస్కరించుకొని ముంద స్తుగా మండల మహిళ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మానకొండూరు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనా రాయణకు,మాజీ ఎంపిపి వూట్కూరి వెంకటరమణారెడ్డి, ప్యాక్స్ మాజీ చైర్మన్ ఐరెడ్డి మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమ టి భాస్కర్ రెడ్డిలకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రేమానురాగాలకు ప్రతీక రాఖీ పండుగ అని అన్నా రు. ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలు తీగల పుష్పలత,ఏఎంసి డైరెక్టర్లు అయ్యన్నగారి సత్యరెడ్డి, ముత్తవ్వ, తదితర గ్రామాలకు చెందిన మండల కాంగ్రెస్ మహిళలు వున్నారు.

## మహోదయ ఇంగ్లీష్ మీడియంలో రక్షాబంధన్ వేడుకలు

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం లింగం పేట గ్రామంలోని స్థానిక మహోదయ ఇంగ్లీష్ మీడి యం ప్రాథమిక ఉన్నత పాఠ శాలలో శుక్రవారం రోజున రక్షాబంధన్ వేడుకలు ఘనం గా జరిగాయి. ఈ సందర్భం గా పాఠశాల కరస్పాండెంట్ ఏనుగుల కృష్ణ మాట్లాడుతూ రక్షాబంధన్ విశిష్టతను విద్యా ర్థులకు తెలియజేశారు. సోదరా సోదరీమణుల మధ్య ప్రేమాభిమానాల నిదర్శనమే రాఖి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఒకరికొ కరు రాఖీ కట్టుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆక్స్ఫర్డ్ పాఠశాలలో రాఖీపూర్ణిమ వేడుకలు...

**సూర్య గంభీరావుపేట**



మండల కేంద్రంలోని ఆక్స్ఫర్డ్ ప్రైవేట్ పాఠశాలలో ప్రిన్సిపల్ లక్కిరెడ్డి సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ముందస్తు రాఖీపూర్ణిమ పండుగను నిర్వహించా రు. విద్యార్థినిలు విద్యార్థులకు రాఖీలు కడుతూ అన్నయ్య నీవే మాకు రక్ష అంటూ అన్నాచెల్లెళ్ల బంధాన్ని పిల్లలకు వివరిస్తూ స్వీట్లు పంపిణీ చేశారు.9న పాఠశాలకు సెలవులు ఉండడంతో ముందుగానే రాఖీ పూర్ణిమ పండుగ వేడుకలు చేసుకున్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చేపూరి కిషన్ చారి దేవరాజ్ పద్మజ తదితరు లు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక **సూర్య**
www.suryaa.com

**జగిత్యాల**

శనివారం 9 ఆగస్టు 2025



### కోర్టు ఆదేశాలకు అనుగుణంగా

# సర్పంచుల ఎన్నికలు నిర్వహించాలి

**- మాజీ మంత్రి జీవన్ రెడ్డి**



**సూర్య జగిత్యాల ప్రతినిధి**

కోర్టు ఆదేశాలకు అనుగుణంగా సర్పంచుల ఎన్నికలు నిర్వహించాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి కోరారు. శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి సామాజిక న్యాయం కల్పంలో భాగంగా ఓబీసీలకు ప్రస్తుతం అమలు చేస్తున్న 29 శాతం కు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసేందుకు శాసన సభలో బిల్లు ఆమోదం తెలిపి గవర్నర్‌కు నివేదిస్తే గవర్నర్ రాష్ట్రపతికి పంపి 4 నెలలు గడుస్తుంది. సెప్టెంబర్‌లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ జాప్యంతో కేంద్రం నుండి వచ్చే రూ. 1500 కోట్లు నష్ట పోయే ప్రమాదముంది అన్నారు. స్థానిక సంస్థల్లో, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగులో ఉంది. ప్రజా స్వామ్యబద్ధం ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వం, ప్రతినిధి, సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రపతినీ కలిసేందుకు అనుమతి కోరగా సమయం ఇవ్వకపోవడం ప్రజాస్వామ్యంలో ఇంత కన్నా అవమానం ఏదీ ఉండదు అని విమర్శించారు.సామాజిక న్యాయం కల్పనలో భాగంగా ముఖ్యమంత్రి రాష్ట్రపతిని కలిసేందుకు ప్రయత్నం చేస్తే రాష్ట్రపతి సమయం ఇవ్వడం పోవడం దురదృష్టకరం అప్రజాస్వామికం,నాలుగు కోట్ల ప్రజల అధినేత రేవంత్ రెడ్డి నీ కాదు తెలంగాణ సమాజాన్ని అవమానించినట్లు అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల జాప్యంతో 1500 కోట్ల నిధులు కోల్పోతాం అన్నారు. ఈ సమావేశంలో నాయకులు బండ శంకర్, సిరాజుద్దీన్ మన్సూర్, దుర్గయ్య, గాజేంగి నందయ్య, గాజుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ వల్లభ చారి ట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

# ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలు



**సూర్య కోరుట్ల రూరల్**

శ్రీ వల్లభ చారి టేబుల్ ట్రస్ట్ ఉచిత వైద్య శిబిరం కోరుట్ల ఆదర్శనగర్ ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా నిర్వహిస్తున్న ఆఫీసులో రాష్ట్ర అధ్యక్షులు బోగా రవికుమార్ మాట్లాడుతూ ముందస్తు రక్షాబంధన వేడుకలు రక్షాబంధన తెలుసుకోవాలంటే ఎన్నో కథనాలు ఉన్నప్పటికీ యుద్ధంలో దేవతలు ఓటమిలు చవిచూస్తున్నారని అప్పుడు దేవతలతో కలిసి ఇంద్రుడు దేవ గురువులు బృహస్తిని దర్శించాడని దేవ గురువుల సూచన వరకు శ్రావణ పౌర్ణమి నాడు హెూమాన్ని నిర్వహించారని యజ్ఞం నుండి వచ్చిన ఒక శక్తిని, ఒక దారంతో చేసి రక్ష లాగా ఇంద్రుడికి కట్టినది ఆయన భార్యా శశి దేవి, భవిష్య పురాణము అనంతరం విజయము దేవతల వైపు విచ్చేసినట్టు పురాణాలు చెబుతున్నాయని, శ్రీ రామ చంద్రమూర్తి శశి దేవి కట్టిన రక్షను దేవతలకు శక్తిని కలిగించిందని రాక్షస గుణము నుండి రక్షణ కల్పించింది పూర్వ రాజులు యుద్ధభూమికి వెళ్లే ముందు రాణులు వీర తిలకం దిద్ది యుద్ధానికి పంపించేవారు. పురుషుడికి అవసరమైన శక్తిని ధైర్యము శుభాశీస్సులు విజయ కాంక్షలు శ్ర సీతారామచంద్ర మూర్తి అందించేది శ్రీ శక్తి స్వరూపిణి అని కూడా మన ఆధ్యాత్మిక భావన సోదరి భార్య ఇద్దరితో సందర్భాన్ని బట్టి కట్టించుకునే సంప్రదాయం ఉంది అందుకే రక్షాబంధన ఒక అద్భుతమైన బంధుత్వాన్ని పెంపొందించే హిందూ సాంప్రదాయ రక్షాబంధన్ నిలుస్తుందనిఅన్నారు. జిల్లా అధ్యక్షులు ముక్కదాము మాట్లాడుతూ అన్నా చెల్లెల అనుబంధాలకు ప్రతీక రక్షాబంధన్ ఆత్మబంధానికి నిదర్శనము రక్షాబంధన అని కొనియాడారు. కోరుట్ల నియోజకవర్గం ఇన్చార్జి ఆడువాల ప్రభాకర్ మాట్లాడుతూ ఈ రక్షా బంధాన్ని మన ఉచిత వైద్య సేవ ఆఫీసులో చేసుకోవడం చాలా సంతోషంగా ఉన్నది అన్నారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములైన థెరపీ సాంబార్ అశోక్, ఆయుర్వేదిక్ డాక్టర్ బదం రాజేందర్,సాంబార్ మహేష్, గుండేటి లక్ష్మిరాజం, జిల్లా ఉపాధ్యక్షులు సంపట మల్లయ్య, ఎర్రగుంట్ల భాగ్యలక్ష్మి, ఉచిత వైద్య ఇన్చార్జి ఎడెల్లి రాజారాం పలువురు పాల్గొన్నారు.శ్రీ వల్లభాయ్ చారిటబుల్ ట్రస్ట్ కోరుట్ల నియోజకవర్గం ఇన్చార్జి ఆడువాల ప్రభాకర్, గణేష్, నవదుర్గ మండలి త్రిశక్తి ఆలయ సేవా సమితి కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా శ్రీ వల్లాభ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగిందని తెలిపారు.

### నేత కార్మికులు, చేతి వృత్తుల వారిని

# సన్మానించిన భారత్ సురక్ష సమితి నాయకులు



**సూర్య జగిత్యాల అర్బన్**

జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకుని చేనేత కార్మికులను జగిత్యాల లోని చేనేత సంఘ కార్యాలయంలో శుక్రవారం భారత్ సురక్ష సమితి నాయకులు సన్మానించారు. నాయకులు మాట్లాడుతూ ఈ భారతదేశంలోని చేనేత కార్మికుల కృషికి గుర్తింపు ఇవ్వడం ద్వారా వారు ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని చేనేత రంగాన్ని ప్రోత్సహించడం, హస్తనిర్మిత వస్త్రాల వినియోగాన్ని ప్రోత్సహించడం, యువతలో చేనేత రంగం పట్ల అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అధికారికంగా జాతీయ చేనేత దినోత్సవాన్ని జరిపిందన్నారు.చేనేత రంగం గ్రామీణ భారత దేశానికి ముఖ్యమైన ఉపాధి మార్గంగా ఉందని తెలిపారు. చేనేత వస్త్రాలు పర్యావరణహితమైనవీ, ఆకర్షణీయమైనవీ మన చేనేత వస్త్రాలను ప్రోత్సహించడం ద్వారా చేనేత కార్మికుల జీవితాల్లో మార్పు తీసుకురావచ్చనీ తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన పలువులు చేనేత కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ రాజు, స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ గంగాధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాదం, చీట్ల గంగాధర్, జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్,బశెట్టి ప్రభాకర్, నారెందులా శ్రీనివాస్,వేముల దేవరజం, ఎడ మల వెంకట్ రెడ్డి, బండి సత్యనా రాయన, అడ్వకేట్ మహేందర్, వీరన్న, బండారి మల్లికార్జున్, విటల్, కొత్తకొండ బలాన్న,గాడను భుమన్న, బొందుకూరి శ్రీనివాస్,రామచంద్రం, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో కుంకుమ పూజలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణంలోని చింతకుంట శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో మూడవ శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం పర్వ దినం పురస్కరించుకొని, 60 మంది మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం, మరొక్క మాతను ఎంపిక చేసిన వారి కి చీరను ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించి బహుకరించడం జరిగినది. ఈ శ్రావణ మాసంలో వచ్చె ఐదు శుక్రవారంలు, ప్రతి శుక్రవారం ఒక చీర బహుకరించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. చీరలను వడ్లగట్ట గోపి-స్వాతి దంపతులు బహుకరించారు. దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ వడ్లగట్ట రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ వోడ్నాల శ్రీనివాస్, భారతల రాజసాగర్, అర్చకుల,చిలుకముక్కు నాగరాజు, మహిళా సమితి సభ్యులు లత, స్వాతి, గీత, సంధ్య, సుజాత, రాణి, పుష్పలత, లక్ష్మి, కృష్ణవేణి, వసంత తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ నీటిని రైతులు సక్రమంగా వినియోగించు కొని అధిక పంట దిగుబడి సాధించాలి

**- రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు**

**సూర్య కోరుట్ల రూరల్**



రైతులు సక్రమంగా శ్రీరామసాగర్ వరద కాల్వ ద్వారా విడుదల చేసిన నీటిని వినియోగించుకుని అధిక పంట దిగుబడి సాధించాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడీ కృష్ణారావు అన్నారు శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ కాకతీయ కాలువకు వదలడమే కాకుండా వరద కాలువకు రోజుకు మూడు వేయిల క్యూసెక్కుల నీటిని మూడు రోజులపాటు విడుదల చేస్తున్నట్లు తెలిపారు రైతులు నీటిని సద్వినియోగం చేసుకోవాలని రోజు నీటిని విడుదల చేస్తున్న సందర్భంగా ఈ నీటిని వినియోగించుకొని వ్యవసాయంలో కోరుట్ల నియోజకవర్గం పరిధిలోని రైతులు అధిక పంట దిగుబడి సాధించాలని జువ్వాడి కృష్ణారావు ఆకాంక్షించారు.

## మృతుడి కుటుంబానికి 10వేలఆర్థిక సాయం అందజేసి ఎన్నారై వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు...

**సూర్య మల్యాల**



మల్యాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన బూస అంజయ్య గత నెల క్రితం దుబాయ్‌లో గుండె పోటుతో మృతి చెందడంతో వారిది నిరుపేద కుటుంబం కావడంతో ఆర్థిక ఇబ్బందులలో ఉన్నారని విషయం తెలుసుకున్న ముత్యంపేట ఎన్నారై వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి 10 వేల ఆర్థిక సహాయం అందజేశారుఈ కార్యక్రమంలో ముత్యంపేట ఎన్నారై వెల్ఫేర్ అసోసియేషన్ అద్యక్షులు మర్రి మల్లేశం, సభ్యులు బొమ్మకంటి మహేష్,బాలే వంశీ, గుండెటి సంజీవ్,బాలే పరమే శ్వర్,పంజల మధు, పెరుమండ్ల శ్రీనివాస్, బాలే గణేష్, జక్కని అఖిల్ తదితరులు పాల్గోన్నారు.

## ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్ప డుతున్న జగిత్యాల రూరల్ మండలం పొలాసకు చెందిన పడాల దినేష్‌ను జగిత్యాల పట్టణ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్టు డిఎస్పి రఘుచందర్ తెలిపారు.జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వివరాలు వెళ్ళడించారు. నిందితుని వద్ద 9 ద్విచక్ర వాహనాలు స్వాదీనం చేసుకున్నామన్నారు. ద్విచక్ర వాహన దొంగను చాక చక్యంగా పట్టుకున్నందుకు జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ పి.కరుణాకర్, ఎస్ఐలు రవి కిరణ్, సుప్రియ, సిబ్బందిని డిఎస్పీ అభినందించారు.

# భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
## - ఆగస్టు 15 నాటికి రెవెన్యూ సదస్సు దరఖాస్తుల పరిష్కారానికి కృషి

**సూర్య-పెద్దపల్లి ప్రతినిధి**

భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రెవెన్యూ శాఖపై అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారం, భూ భారతి దరఖాస్తుల, ప్రజావాణి దరఖాస్తులు, మీ సేవా దరఖాస్తులు, పెండింగ్ భూ సేకరణ తదితర అంశాల పై కలెక్టర్ సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో సింగరేణి, ఎన్టిపిసి, జాతీయ రహదారుల నిర్మాణం, ఇతర అభివృద్ధి పనుల పూర్తి చేసేందుకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలని



అన్నారు. నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం అర్హత ఉన్న ప్రతి దరఖాస్తు పరిష్కరించాలని అన్నారు. మనమే రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు తీసుకుని తిరస్కరిస్తే అనవసరంగా అసంతృప్తి వస్తుందని, అర్హత ఉన్న ప్రతి దరఖాస్తు తప్పనిసరిగా పరిష్కరించాలని, తిరస్కరించే దరఖాస్తులు ఏదైనా డాక్యుమెంట్ ఉంటే ఆమోదించే పరిస్థితి ఉంటే వాటిని ఫాలో అప్ చేయాలని అన్నారు. భూ సమస్యల దరఖాస్తుల డిస్పోజల్ వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. సాధా బైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం వెరిఫికేషన్ చేసి పెట్టుకోవాలని, హైకోర్టు నుంచి అనుమతి రాగానే సదరు దరఖాస్తుల పరిష్కరించాలని అన్నారు. ఆగస్టు 15 నాటికి భూ భారతి దరఖాస్తులను పూర్తి స్థాయిలో డిస్పోజ్ చేయాలని, ఇక నుంచి జిల్లాలో రెవెన్యూ సిబ్బంది సెలవు రోజుల్లో కూడా పని చేయాలని కలెక్టర్ తెలిపారు. మనం తిరస్కరించే ప్రతి దరఖాస్తుకు ఖచ్చితమైన కారణం ఉండాలని, సదరు వివరాలు దరఖాస్తు దారుడికి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ భూముల్లో అసైన్మెంట్ కోసం వచ్చిన దరఖాస్తులలో పేదలు, ప్రభుత్వ మార్గదర్శక ప్రకారం అర్హుల జాబితాను సిద్ధం చేసుకోవాలని, భవిష్యత్తులో అసైన్మెంట్ కమిటీ ద్వారా పట్టా జారీ చేసే అంశం ప్రభుత్వం ఆలోచిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, తహసిల్దార్‌లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

## - అదనపు కలెక్టర్ డి. వేణు

**సూర్య - పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలో నిర్వహించు స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ డి.వేణు లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జరుగుతాయని, జిల్లాలోని ప్రతి శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలని అదనపు కలెక్టర్ తెలిపారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల



కు సంబంధించి ఫ్లాగ్ ఏర్పాట్లు, గ్రౌండ్ సిద్దం చేయడం మొదలగు ఏర్పాట్లు పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని అన్నారు. స్వాతంత్ర వేడుకల డయాస్, సీటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆర్ & బీ అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు చేయాలని అన్నారు. వేడుకల వద్ద ఏ.ఎన్.ఏం ఆధ్వర్యంలో వైద్య బృందాలచే వైద్య శిభిరాలు ఏర్పాటు చేయాలని, అవసరమైన మేర త్రాగు నీటి సరఫరా పనులు మున్సిపల్ కమిషనర్ ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. వేడుకలకు ఆహ్వాన పత్రాలు ప్రోటోకాల్ ప్రకారం ప్రతి ఒక్కరికీ అందాలని అన్నారు. ముఖ్య అతిథి అందించే సందేశం రూపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల వివరాలను క్లుప్తంగా ఆగస్టు 11 సాయంత్రం నాటికి అందజేయాలని అన్నారు.ముఖ్య అతిథి గౌరవ వందనం, ఇతర బందోబస్తు ఏర్పాటు పకడ్బందిగా చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డిసిపి కరుణాకర్, ఏసిపి.జి. కృష్ణ, పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, కలెక్టరేట్ సి విభాగం సూపరింటెండెంట్ ప్రకాష్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తాళం వేసి ఉన్న అంగన్వాడీ కేంద్రాలు

**సూర్య ఎలిగేడు**

మండలం లోని దూళి కట్ట గ్రామంలో ఉన్న 2, 3వ అంగన్వాడీ కేంద్రాలు శుక్రవారం తాళం వేసి ఉన్నాయి. చిన్నారులు, గర్భిణీలు, బాకుంతలు పౌష్టిక ఆహారం అందిస్తూ అంగన్వాడీ కేంద్రాలు పని చేయాలిసిన ఉన్నది. ఈ కేంద్రాలలో విధులు





నిర్వహించే టీచర్లు నిర్లక్ష్యం చేస్తూ ఇష్టనుసారంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. శుక్రవారం సెలవు లేక పోయిన అంగన్వాడీ కేంద్రాలుతాళం వేసి మూసి ఉన్నాయి.సమయం మధ్యాహ్నం 12.03ల వరకు కేంద్రం తాళాలు తీయక పోవడం విడ్డురంగా ఉంది. కేంద్రానికి పిల్లలు వచ్చినట్లు నిర్ధారించేందుకు చేపట్టిన ఫెసియల్ రికగ్నేష్టియిన్ (ఎఫ్.ఆర్.ఎస్)ను చేయాలిసి ఉన్నప్పటికీ పిల్లల ఇంటికి ఎఫ్ఆర్ఎస్ చేసి అధికారులకు పంపి తప్పుడు సమాచారం అందిస్తున్నారు.ఈ విషయంపై అంగన్వాడీ సువర్ వైజర్ సూర్యకళను వివరన కోరగా శుక్రవారం సెలవు దినం లేదని ఓటర్ జాబితాను సవరించమని చెప్పినట్లు ఆమె దాట వేసింది.

# సింగరేణి వాస్తవ లాభాలు ప్రకటించి 35 శాతం కార్మికులకు చెల్లించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ వెంటనే వాస్తవ లాభాలు ప్రకటించి కార్మికులకు



35 శాతం చెల్లించాలని సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్ట్ ఆఫీసర్ చిట్టా వెంకటరమణ, యాక్టింగ్ మేనేజర్ సంపత్ కుమార్‌కి వినతిపత్రం అందజేశారు. 2024-25వ ఆర్థిక సంవత్సరం పూర్తయి నాలుగు నెలలు గడుస్తున్న, ఇప్పటివరకు వాస్తవ లాభాలు ప్రకటించ లేదని తెలిపారు. మే లో ఇచ్చే అనవాయితీ ఉన్న యాజమాన్యం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కార్మికులు పిల్లల స్కూల్, కాలేజీ ఫీజుల చెల్లింపులకు చాలా ఇబ్బందులు పడుతున్నారని, కావున వాస్తవ లాభాలు ప్రకటించి 35 శాతం కార్మికుల వాటా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరం లాభాల లెక్కించడంలో పారదర్శకత లోపించిందని, కావున పారదర్శకంగా లెక్కించి 35 శాతం వాటా కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి దొమ్మటి కొమురయ్య, నాయకులు ఏం.వెంకటేశ్వర్లు,కె. వేణుగోపాల్, ఎన్. రమణారెడ్డి, పి.మల్లికార్జున్, ఈ.కుమార్,మీనయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే 10వ తరగతి పరీక్షలో గురుకుల విద్యాలయాలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య-పెద్దపల్లి ప్రతినిధి**



రాబోయే 10వ తరగతి పరీక్షలో గురుకుల విద్యాలయాలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురుకులాల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలోని రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో చదివే 10వ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని, ఆ దిశగా అవసరమైన కార్యాచరణను ఇప్పటినుంచి అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతిరోజు గురుకులంలో స్టడీ అవర్స్ నిర్వహించాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి బాగా చదువూకునేలా చూడాలని అన్నారు.

# అత్యవసర వైద్య సేవల్లో అప్రమత్తంగా ఉండాలి

## - 108 ఆంబులెన్సు తనిఖీ చేసిన అధికారులు

**సూర్య-పెద్దపల్లి ప్రతినిధి**

ప్రమాదం జరిగిన వెంటనే ప్రతీ ఒక్కరూ ముందుగా సంప్రదించేది 108 ఆంబులెన్సు కోసమేనని, అందుకే అత్యవసర వదియసేవలందించేలా సంసిద్దంగా ఉండాలని ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం



మేనేజర్ జనార్ధన్ అన్నారు. శుక్రవారం పెద్దపల్లిలోని 108 ఆంబులెన్సులను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన మాట్లాడుతూ, గర్భిణీ మహిళలు, రోడ్డు ప్రమాదాలు, పాముకాటు, తదితర అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు 108 ఆంబులెన్సు సేవలు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం ఆంబులెన్సులోని పరికరాల పనితీరును, సంబంధించిన రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట జిల్లా కోఆర్డినేటర్ కుమారస్వామి, ఈఎంటీ షానగంటి నరేష్, దేవేందర్, రామినేని రవి, సటుకూరి రాజకుమార్, పూరెల్ల అఖిల్ ఉన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - కాల్వ శ్రీరాంపూర్ ఎంపీడీఓ పూర్ణచందర్ రావు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు వర్షాకాల సీజనల్ వ్యాధుల పట్ల అప్ర మత్తంగా ఉండాలని కాల్వ శ్రీరాంపూర్ ఎంపీడీవో పూర్ణ చందర్ రావు అన్నారు. శుక్రవారం కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామం లో ఎంపీఓ ఆరిఫ్‌తో కలిసి పర్యటించారు.తమ చుట్టూ పరిసర ప్రాంతా లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తద్వారా వ్యాధుల బారిన పడకుండా కాపాడుకోవచ్చని ఎంపీడీవో ప్రజలకు సూచించారు.సీజనల్ వ్యాధులు ప్రబ లకుండా అప్రమత్తంగా ఉండాలని ముందస్తు జాగ్రత్తల గురించి ప్రజలకు తెలిపారు. ఇంటి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, గ్రామం లో జరుగుతున్న నిరంతర పారిశుద్ధ కార్యక్రమాలను గూర్చి పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పించి నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో ఆయిల్ బాల్స్ వేయిం చారు. మురికి కాలువల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లి పిచ్చి మొక్కలను ఎప్పటిక ప్పుడు తొలగించాలని గ్రామపంచాయతీ సిబ్బందికి తగు సూచనలు సల హాలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శంకర్, ఏఎన్ఎం విజయ, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.



# అగ్నిపథ్, ఎన్.ఎస్.సి.జి.డి పాసైన అభ్యర్థులకు ఉచిత గ్రౌండ్ శిక్షణ

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య-పెద్దపల్లి ప్రతినిధి**

అగ్నిపథ్, ఎన్.ఎస్.సి.జి.డి పరీక్షల్లో పాసైన జిల్లా అభ్యర్థులకు ఉచిత గ్రౌండ్ శిక్షణ అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో అగ్నిపథ్,ఎస్ఎస్సిజిడి ఎగ్జామ్ పాస్ అయిన అభ్యర్థులకు ఆగస్టు 10 నుండి ఉచిత గ్రౌండ్ శిక్షణ ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ శిక్షణలో భాగంగా అభ్యర్థులకు ఉచిత భోజనం, వసతి సౌకర్యాలు కల్పిస్తామని, 45 రోజుల పాటు శిక్షణ ఉంటుందని అన్నారు.అగ్నిపథ్ అభ్యర్థులకు 1600 మీటర్ల పరుగు పందానికి, ఎస్ ఎస్ సి జిడి అభ్యర్థులకు 5 కిలో మీటర్ల పరుగు పందానికి సంబంధిం చిన శిక్షణ



ఉంటుందని, ఈ శిక్షణ తీసుకున్న అభ్యర్థులు ఆర్మీ ఎస్ ఎస్ సి జి డి ఫిజికల్ టెస్ట్ లో పాసై మిలిటరీ పారామిలిటరీ ఫోర్సెస్‌లోకి వెళ్లాలనేది లక్ష్యమని, ఈ శిక్షణ జిల్లాకు చెందిన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని మరిన్ని వివరాలకు 9949725997, 8333044460 నెంబర్‌లో నందు సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సోదర-సోదరీమణుల అనుబంధానికి ప్రతీక రాఖీ పౌర్ణమి

**సూర్య జగిత్యాల**



సోదర సోదరీమణుల అనుబంధానికి ప్రతీక రాఖీ పండగ అని స్లేట్ హై స్కూల్ ప్రిన్సిపల్ స్వప్న అన్నారు. జగిత్యాల జగిత్యాల పట్టణం లో గల స్లేట్ హైస్కూల్లో శుక్రవారం రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థిని విద్యార్థులు రాఖీ కట్టుకొని మీకు మేము రక్ష మాకు మీరు రక్ష మనమంతా దేశానికి ధర్మానికి రక్ష అని నినాదాలు చేశారు. తదనంతరం పాఠశాల ప్రిన్సిపల్ స్వప్న మాట్లాడుతూ రాఖీ పండుగ నేపథ్యం, ప్రాముఖ్యత, సోదర సోదరీమణుల ఆప్యాయత అనురాగాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. శ్రావణ మాసంలో పౌర్ణమి నాడు వచ్చే ఈ పండగ ఎంతో నేపథ్యం కలిగి ఉంది. దేవతలకు రాజు అయిన ఇంద్రుడు రాక్షసుల పైన యుద్ధం గెలవడానికి దేవాను దేవతలకు రాఖీ కట్టి నేనున్నాను అనే భరోసా కల్పించారని చివరికి ధర్మమే గెలుస్తుంది అని విద్యార్థిని విద్యార్థులకు రక్షాబంధన్ పండగ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిటిసి నరసయ్యను పరామర్శించిన జువ్వడి కృష్ణారావు

**సూర్య కోరుట్ల రూరల్**



మండలం మోహన్ రావు పేటకు చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు కారకూరి నరసయ్య మాతృమూర్తి ఇటీవలే మరణించగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు నరసయ్యను మోహన్రావుపేటలోని స్వగృహానికి వెళ్లి పరామర్శించారు.జువ్వడి కృష్ణారావుతో కోరుట్ల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, సర్కిల నరేష్, రాజలింగం, పూదరి నరసయ్య, జాగరల మహేష్, రమేష్, బూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ముందుంటా

**- తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**



కష్టసుఖాల్లో ప్రజలతో మమేకమై వారి బాగోగులు చూసుకోవడమే తమ లక్ష్యం అని రామగిరి మండలం ముస్త్యాల తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు అన్నారు. గ్రామంలోని రాంనగర్‌లో బోరు మోటార్ పూర్తిగా కాలిపోవడంతో గ్రామస్తులు కాలిపోయిన మోటార్స్ స్థానంలో నూతన మోటారు కొనివ్వాలని లావణ్య నాగరాజును కోరడంతో నూతన మోటార్ తీసుకొచ్చి బిగింపు చేశారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ గ్రామ ప్రజలకు సేవ చేయడం మహా పుణ్యమని పేర్కొన్నారు. గ్రామంలో ఏదైనా సమస్య ఉన్నచో తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. మోటార్ బిగించి నీటి సమస్యను తీర్చిన రామగిరి లావణ్య నాగరాజులకు గ్రామస్థులు ధన్యవాదాలు తెలిపారు.

## పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎస్పి

**సూర్య మేడిపల్లి**



మేడిపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం రోజు డిఎస్పి ఏ. రాము ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ భవనాన్ని, పరిసర ప్రాంతాలను పరిశీలించి పరిశుభ్రతను పాటించాలని తెలిపారు. రికార్డులను తనిఖీ చేసి స్థానిక ఎస్సై ఎం శ్రీధర్ రెడ్డి కి దిశానిర్దేశం చేస్తూ నేరాల నియంత్రణలో చురుకుగా పని చేయాలని, ప్రజలతో సత్సంబంధాలు కలిగి పోలీస్ డిపార్ట్మెంట్ విలువలను పెంపొందించాలని సూచించారు. రాబోయే రోజులలో గణేష్ నవరాత్రుల ఉత్సవాలలో, లోకల్ బాడీ ఎన్నికలలో సమర్థవంతమైన విధులు నిర్వర్తించేందుకు సన్నద్ధం కావాలని అన్నారు. క్రమశిక్షణకు మారుపేరైన పోలీస్ డిపార్ట్మెంట్ కు మరింత మంచి పేరు తేవాలని, బ్లూ కోర్ట్, పెట్రో కార్, విధులు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల సీఐ సురేష్ బాబు, కోరుట్ల ఎస్సై ఎం చిరంజీవి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో "ప్రగతి"విద్యార్థుల రక్ష బంధన్ వేడుకలు

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణానికి చెందిన ప్రగతి ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థులు ప్రభుత్వ కార్యాలయాల్లో రక్షాబంధన్ వ్వేడుకాలు నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థినిలు రాయికల్‌లోని రక్షక భట నిలయం, తహసిల్దార్ కార్యాలయం,ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాలను సందర్శించి,అక్కడ విధులు నిర్వర్తిస్తున్న అధికారులకు రాఖీలు కట్టారు.ఈ సందర్భంగా విద్యార్థులు సైనికుల పట్ల, ప్రభుత్వ ఉద్యోగుల పట్ల తమ గౌరవాన్ని వ్యక్తపరిచారు.రాఖీలు కడుతూ అందరికీ రక్షణ,స్నేహ బంధం అనే సందేశాన్ని చేరవేశారు.నేను నీకు రక్ష, నువ్వు నాకు రక్ష,మనిద్దరం కలిసి దేశానికి,ధర్మానికి రక్ష అని అంటూ అధికారులకు రాఖీలు కట్టారు.ఈ సందర్భంగా అధికారులు విద్యార్థుల పట్ల సంతోషం వ్యక్తం చేశారు.విద్యార్థుల ఉత్సాహాన్ని అభినందిస్తూ, దేశభక్తి,నైతిక విలువల పట్ల అంకితభావంతో ఎదగాలని ఆశించారు.ఈ కార్యక్రమాన్ని పాఠశాల అధ్యాపకులు, నిర్వాహకులు సమర్థవంతంగా ఏర్పాటుచేశారు.పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఈ తరహా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రగతి ప్రిన్సిపాల్ బాలెశేఖర్,డైరెక్టర్ నిఖిల్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు..

## ప్రమాద బాధితుల కుటుంబాలను పరామర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుజువ్వడి కృష్ణారావు

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని ఐలాపూర్ గ్రామానికి చెందిన గాడిపెల్లి నరేష్ కుటుంబం గొల్లపల్లి శ్రీనివాస్ కుటుంబాలు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదానికి గురికాగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈరోజు జగిత్యాలలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా వారిని పరామర్శించారు. ఈ ప్రమాదంలో గడిపల్లి నరేష్ మృతిచెందగా ఆయన భార్య బోల్లపల్లి శ్రీనివాస్ ఆయన భార్య సుజాతలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు . కృష్ణారావు వెంట కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ తదితరులు ఉన్నారు.

## జగిత్యాలలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణకు తరలి రావాలి

**సూర్య కొడిమ్యాల**



ఈనెల 13వ తేదీ బుధవారం రోజున సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ జగిత్యాల జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలో అంగరంగ వైభవంగా ఏర్పాట్లు సిద్ధమతున్నాయి.గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్ సూచన మేరకు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆహ్వాన కమిటీ సభ్యులు పులి వెంకటేష్ గౌడ్, గుర్రం నర్సయ్య గౌడ్, ఒల్లాల లింగా గౌడ్‌లతో కలిసి పూడూరు మండువాలో రేణుక ఎల్లమ్మ గుడి వద్ద మాట్లాడుతూ మంత్రులు,మాజీమంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు గౌడ రాష్ట్ర నాయకులు ఇతర ముఖ్య నాయకులు వస్తున్న కార్యక్రమానికి కొడిమ్యాల మండలంలోని అన్ని గ్రామాల గౌడ సంఘ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు భారీగా తరలిరావాలని అన్నారు.గూడూరు గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు చెల్లూరి వెంకటేష్ గౌడ్, గడ్డమీది రమేష్ గౌడ్, మల్లేశం గౌడ్, శ్రీనివాస్ గౌడ్, బుర్ర శంకరయ్య, గౌడ సంఘ గీతా కార్మిక నాయకులు పాల్గొన్నారు.

## కల్లూరు గ్రామపంచాయతీలో కంపోస్టు తయారి ఎరువులను రైతులు వినియోగించుకోవాలి

**- గ్రామ కార్యదర్శి సరిత**

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని కల్లూరు గ్రామంలో, గ్రామ కార్యదర్శి సరిత. గ్రామపంచాయతీ లో ప్రవేశపెట్టినటువంటి పథకం కంపోస్ట్ ఎరువుల తయారీ ఈ మధ్యలో మూతపడగా నూతనంగా విచ్చేసిన గ్రామ కార్యదర్శి సరిత ఇరువుల కాంపోస్టు విభాగాన్ని పునఃప్రారంభం చేశారు.కార్యదర్శి సరిత ఎరువును కావలసిన వారు నామమాత్రపు రుసుముతో అవసరానికి అనుగుణంగా కిలోల చొప్పున ఉందా ఇస్తామని గ్రామ కార్యదర్శి సరిత తెలిపారు. రైతులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మాజీ సర్పంచ్ వన తడుపుల అంజయ్య, గ్రామ ప్రజలు మరిపెల్లి మధు తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో ఉన్న పురవీధులను పంచాయతీ జవాన్లతో శుభ్రపరుస్తునామని అన్నారు. గ్రామంలో మొక్కల పెంపకాన్ని ప్రోత్సహిస్తూ పారిశుద్ధ్య కార్యక్రమాలను సక్రమంగా నిర్వహిస్తూ, ప్రజల మన్నను పొందుతామన్నారు.

## రక్షాబంధన్ అనేది సాంస్కృతి ఐక్యతకు, సాంప్రదాయాల విలువలకు ప్రతీక

**సూర్య, ఇల్లంతకుంట**



రాక్షంబంధన్ అనేది సాంస్కృతి ఐక్యతకు,సంప్రదాయాలకు విలువ కు ప్రతీక అని ఆర్ ఎస్ ఎస్ ఖండ కార్యావాహ్ తాటిపెల్లి మహేష్ అన్నారు. శుక్రవారం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కేరళ మోడల్ హై స్కూల్లో రక్షాబంధన్ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వక్తగా అరెస్సెస్ ఖండ కార్యవాహ తాటిపెల్లి మహేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రక్షాబంధన్ వేడుకలు నిర్వహిస్తామని, విద్యార్థుల్లో సోదర భావం,సామాజిక సమరసత, జాతీయత, స్వదేశీ భావన ,ఆధ్యాత్మిక చింతన, క్రమశిక్షణ పెంపొందించడం, దేశభక్తిని నింపడం, ప్రతి విద్యార్థి సమాజ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని, సమాజంలో జరుగుతున్న అసాంఘిక శక్తులను ఎదురుకోవాలని, ధర్మ మార్గాన్ని ఎంచుకోని, మంచిని చేరదిస్తూ చెడుకు దూరంగా ఉండాలన్నారు.ముందస్తుగా రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ కుమార్, ఉపాధ్యాయులు నరేష్ రెడ్డి, బాలకృష్ణ, బిజు, ఘని, మహేందర్, రేణుకలతో,సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్, బిజెపి నాయకుల వైఖరి

# శవాలపై పేలాలు ఏరుకున్నట్టున్నది

**- ఎన్వోసి పేరుతో భూసేకరణ అయిన భూమిని కూడా అమ్ముకున్నోళ్లను బయటకు లాగుతాం**

**- హస్నాపురం కాలనీ, బతుకమ్మ కాలనీ సందర్శించి వారికి పూర్తి భరోసా కల్పించిన సుడా చైర్మన్**

**సూర్య కరీంనగర్**

మానేర్ డ్యామ్ కట్ట దగ్గర్లోని హస్నాపురం కాలనీ మరియు బతుకమ్మ కాలనీ ప్రాంతాలను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సందర్శించి వాస్తవాలను వారికి తెలియజేసి వారికి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ప్రాజెక్టుల భద్రతకు సంబంధించి నిబంధనలు ఉన్నప్పటికీ కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం 2021 సంవత్సరంలో డ్యామ్ సేఫ్టీ ఆక్ట్ తీసుకురావడం వల్ల నిబంధనలు కఠినతరం చేశారని దానిలో భాగంగానే





సెంట్రల్ వాటర్ కమిషన్ డ్యామ్ సేఫ్టీ రివ్యూ ప్యానెల్ ఏర్పాటు చేసి వారి ద్వారా పరిశీలన చేపించి 200 మీటర్ల లోపల నిర్మాణం చేసుకున్న వారికి ఇరిగేషన్ అధికారుల ద్వారా నోటీసులు జారీ చేయడం జరిగిందని ఇదేదో రాష్ట్ర ప్రభుత్వం కావాలని చేసినట్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని చూస్తున్న బిఆర్ఎస్,బిజెపి నాయకుల వైఖరి శవాల మీద పేలాలు ఏరుకున్నట్టున్నదని నరేందర్ రెడ్డి మండిపడ్డారు. అన్నీ తెలిసి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ హైడ్రా,కాడ్రా అని బుల్డోజర్లు ఆపుతామని ఏదో జరిగిపోతున్నట్టు మాట్లాడుతున్నాడని నరేందర్ రెడ్డి మండిపడ్డారు. భూసేకరణ జరిగిన క్రమంలో ఆయా సర్వే నంబర్లలో మిగిలిన కొంత భూమికి ఎన్వోసి తీసుకొని భూసేకరణ జరిగిన భూమిని కూడా అమ్ముకున్న వారిని బయటకు లాగుతామని దానికి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సహకరించాలని నరేందర్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు ఎక్కడా అన్యాయం జరుగదని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలాగా డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని మోసం చేసినట్టు కాదనీ నియోజకవర్గానికి ఏడాదికి 3500 ఇండ్లిచ్చి పేదలను ఆదుకొనే ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఎండి తాజ్,శ్రవణ్ నాయక్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,కొట్టె ప్రభాకర్ స్థానికులు మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మూడు రోజుల క్రితమే పెళ్లి...

**- ఘోర రోడ్డు ప్రమాదంలో యువతి మృతి**

**సూర్య తిమ్మాపూర్**

జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. పెళ్లైన మూడు రోజులకే ఓ యువతి ప్రాణాలు కోల్పోయింది. తిమ్మాపూర్‌లోని రాజీవ్ రహదారిపై శుక్రవారం గుర్తు తెలియని వాహనం బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో చొప్పదండి మండలం రుక్మాపూర్‌కు చెందిన ముద్దసాని అఖిల (22) అక్కడికక్కడే మృతి చెందింది. భర్త రాజుకు స్వల్ప గాయాలయ్యాయి. పోలీసుల సమాచారం ప్రకారం జగిత్యాల జిల్లాకు చెందిన రాజుతో అఖిల వివాహం మూడు రోజుల క్రితమే జరిగింది. గురువారం ఓ కాలేజీలో పీజీ సెట్ ఎంట్రన్స్ పరీక్ష రాసి, భార్యాభర్తలు బైక్‌పై కరీంనగర్ వెళ్తుండగా, వేగంగా వచ్చిన గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పెళ్లి ఇష్టం లేక ఉరి వేసుకొని యువతి మృతి

**సూర్య, చొప్పదండి**



పెద్దలు కుదిర్చిన పెళ్లి ఇష్టం లేక ఆత్మహత్య చేసుకున్న ఘటన చొప్పదండి పట్టణంలో జరిగింది. ఎస్ ఐ నరేష్ రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం చొప్పదండి పట్టణం జ్యోతినగర్‌కి చెందిన వనపర్తి సంధ్య(27) అనే యువతి శుక్రవారం ఉదయం వారి ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. అయితే తల్లిదండ్రులు సంధ్యకు ఈ నెల 14న పెళ్లి నిశ్చాయించారు. ఈ పెళ్లి ఇష్టం లేకపోవడంతో ఈ ఘాతుకానికి పాల్పడినట్లు తెలిపారు. మృతురాలి తండ్రి కనుకయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## అల్ఫోర్స్ హై స్కూల్‌లో ఘనంగా ముగిసిన సీబీఎస్ఇ 7 క్లస్టర్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్

**సూర్య కరీంనగర్**



క్రీడల ద్వారా ద్వారా విద్యార్థులకు ఎన్నో విధాలుగా లాభాలు చేకూరుతాయని ముఖ్యంగా వారికి ఎదురయ్యేటువంటి ఒత్తిడి నుండి ఉపశమనం పొందవచ్చని తద్వారా వారు చదువు పట్ల ఆసక్తిని పెంపొందించుకొని ఉత్తమ స్థానాలలో స్థిరపడవచ్చని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ హై స్కూల్-సీబీఎస్ఈలో గత మూడు రోజులుగా కొనసాగుతున్నటువంటి సీబీఎస్ఇ క్లస్టర్ 7 టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడుతూ టేబుల్ టెన్నిస్ క్రీడకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేకమైన గుర్తింపు ఉన్నదని, విషయాలు ప్రొఫెషనల్ క్రీడగా పరిగణించడం జరుగుతున్నదని వారు తెలిపారు. నేటి పోటీ ప్రపంచంలో టేబుల్ టెన్నిస్ పట్ల చాలామంది మక్కువ చూపెడుతున్నారని ముఖ్యంగా ఈ క్రీడా ద్వారా చక్కటి వ్యాయామంతో పాటు మానసిక ఉల్లాసం లభిస్తుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ పోటీలలో అండర్ 14లో మొదటి స్థానం బంగారు పతకాల విజేతలువిపిఎస్ పబ్లిక్ స్కూల్ - విజయవాడ,ద్వితీయ స్థానం, రజత పతకాల విజేతలు టైం స్కూల్, రాజేంద్రనగర్ రంగారెడ్డి జిల్లా, అండర్ 17 బాలికల టీం విభాగంలో మొదటి స్థానం విజేతలు శ్రీ ప్రకాష్ ఎనర్జీ స్కూల్-పెద్దాపురం- తూర్పుగోదావరి జిల్లా,ద్వితీయ స్థానం విజేతలు: సర్ సిఆర్ రెడ్డి పబ్లిక్ స్కూల్ పశ్చిమగోదావరి, అండర్ 19 బాలికల టీం విభాగంలో మొదటి స్థానం శ్రీ ప్రకాష్ ఎనర్జీ స్కూల్ పెద్దాపురం- తూర్పుగోదావరి జిల్లా, ద్వితీయ స్థానం సర్ సిఆర్ రెడ్డి పబ్లిక్ స్కూల్ - పశ్చిమగోదావరి,వ్యక్తిగత పోటీలలో అండర్ 14 బాలికల విభాగం శీలం మనస్వి - ప్రథమ స్థానం,అండర్ 17 బాలికల విభాగం- ఎం శాంతి జ్యోతి మొదటి స్థానం, అండర్-19 ఎం.దర్శిక మొదటి స్థానంలో గెలుపొందారు. జాతీయస్థాయి పోటీలకు అండర్ 14 మంచి ఎస్. మనస్వి, రిద్ధిటోరో, కే నైనా, వంశిక, అండర్ 17 జి.వర్ణిక, ఎస్. తనిష్క, ఎం.దాస్, మిద్ది శాంతి జ్యోతి,అండర్ 19 బాలికలు విభాగం టి.సాయి సుదీక్ష, కె.రిషికా తులసి, ఎం మాండవ లినేషియా, ఎం.దర్శిక ఎంపికైనారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు పద్మారావు, చీఫ్ రెఫరీ శంకర్, అసోసియేట్ చీఫ్ రెఫరీ రామ చంద్ర రావు, ఎంపైర్లు బాబురావు, ఒతినేల్, ఎండి గౌస్, రామ్మూర్తి, కే రవి, గంగారాం వివిధ పాఠశాలల ప్రతినిధులు, కోచ్‌లు మేనేజర్లు, తల్లితండ్రులు, క్రీడాకారులు పాల్గొన్నారు. చక్కటి ఆతిథ్యం అందించినటువంటి అల్ఫోర్స్ హై స్కూల్ యజమానానికి వివిధ పాఠశాలల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.



### కోరా జాన్సన్, ఎ.ఎన్.సి. పాఠశాలల్లో

## ముందస్తు రక్షాబంధన్ వేడుకలు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్‌లోని కోరా జాన్సన్, ఎ.ఎన్.సి. పాఠశాలల్లో వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకొని శుక్రవారం ముందస్తు రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, హరికృష్ణ, సంతోష్ రెడ్డి అమ్మవారికి పూజలు చేసి, విద్యార్థులతో రాఖీలు కట్టించి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా వారు పండుగలు మన సంస్కృతి, అన్నాచెల్లెల బంధాన్ని గుర్తుచేస్తాయని పేర్కొని అందరికీ వరలక్ష్మీ వ్రత, రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.

## పేదల జోలికి వస్తే ఊరుకొనేది లేదు

**- మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్**

**సూర్య కరీంనగర్**



డ్యామ్ పరిసర ప్రాంతాల్లో పేదల ఇళ్లకు నోటీసులు జారీ చేస్తూ, చెరువుల్లోనే నీటి ట్యాంకులు నిర్మించడం ప్రభుత్వం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని మాజీ మేయర్, రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ ఆరోపించారు. అమృత్ టెండర్ల పేరుతో 145 కోట్ల పనులు ఎవరికీ ఇచ్చారో ప్రభుత్వం బహిర్గతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. చెరువుల భూముల్లో అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇస్తూ, పేదలపైనే కఠిన చర్యలు తీసుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. పేదల నోటీసులు వెంటనే ఉపసంహరించకపోతే హైకోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరించారు. పేదలపై కాకుండా అక్రమ కట్టడాలపై ప్రతాపం చూపాలని ప్రభుత్వాన్ని కోరారు.

## భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రత వేడుకలు

**- భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు**

**సూర్య, హుజురాబాద్**



శ్రావణమాసంలో మహిళలు పవిత్రంగా భావించే శుక్రవారం వరలక్ష్మీ వ్రతం వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. శ్రావణమాసంలోని శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజున మహిళలు లక్ష్మీ అమ్మవారిని పూజించటానికి వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించుకుంటారు. వరలక్ష్మీ వ్రతం సందర్భంగా మహిళలు తమ ఇళ్లను శుభ్రం చేసుకుని అభ్యంగన స్నానం చేసి లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలను నిర్వహిస్తారు. దేవాలయాలకు వెళ్లి అమ్మవారికి పూజలు నిర్వహించి తమ కుటుంబాన్ని చల్లగా చూడాలని వేడుకున్నారు. హుజురాబాద్ పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం, సంతోషి మాత ఆలయం, ఆంజనేయ స్వామి ఆలయం, రామాలయం, వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులు భారీ సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కన్యకా పరమేశ్వరి, సంతోషి మాత ఆలయంలో మహిళా భక్తులు భారీ సంఖ్యలో వచ్చి పూజలు నిర్వహించారు. సాయంత్రం తమ ఇళ్లకు వచ్చిన మహిళలకు పసుపు కుంకుమలు ఇచ్చి పుచ్చుకుంటారు. దేవాలయాల వద్ద భక్తుల సౌకర్యం కోసం ప్రత్యేక ఏర్పాట్లను దేవాలయ కమిటీలు నిర్వహించారు.

## ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్

**సూర్య కరీంనగర్**



జిల్లా కేంద్రం కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదాంను శుక్రవారం అదరపు కలెక్టర్ లక్ష్మి కిరణ్, ఆర్డీవో కే.మహేశ్వర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోదాంను తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎంల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోదాం వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవిఎం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈవియం గదుల వి వి ప్యాట్ గదుల ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, బిజెపి పార్టీ ప్రతినిధి నాంపల్లి శ్రీనివాస్, ఎంఐఎం పార్టీ ప్రతినిది అబ్బాస్ సమీ, బర్కత్ ఆలీ, టిడిపి పార్టీ ప్రతినిది కళ్యాడపు ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ముందస్తు రాఖీ పండుగ సంబరాలు

**సూర్య గంగాధర**



గంగాధర మండలంలోని ప్రైవేట్ పాఠశాలల్లో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. లక్ష్మీదేవిపల్లిలోని నరేంద్ర విద్యాలయం హై స్కూల్ గర్శకుర్తిలోని సరస్వతి విద్యాలయం, మధురనగర్లోని సురభి కాన్వెంట్, విన్నర్ ఎడ్జ్ హై స్కూల్‌లలో వేడుకలు విద్యార్థినిలు విద్యార్థులకు రాఖీలు కట్టగా విద్యార్థులు వారికి సోదరులుగా రక్షగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గంగాధర రాజేశం, గుజ్జుల గోపాల్ రెడ్డి,మిట్టపల్లి రాజశేఖర్,ప్రిన్సిపల్ మాధవి, సిహెచ్.వీరేశం, వీరన ర్సయ్య, టి. మల్లయ్య,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అనుబంధాల కలయిక... అన్నా చెల్లెళ్ళ సందడికా

## - అన్న ఆప్యాయతలు..చెల్లి అనురాగానికి ప్రతిక
## - సోదర సోదరీమణుల బంధనం..రక్ష బంధన వేడుక

**సూర్య,రాయికల్**

భారతీయ సంస్కృతిలో 'రాఖీ పండుగ'కు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది.సోదర,సోదరీమణుల మధ్య ప్రేమ, నమ్మకానికి ప్రతీకగా నిలిచే పవిత్రమైన పండుగే 'రక్షా బంధన్'.అక్కాచెల్లెళ్లు తమ అన్నదమ్ముల చేతికి రాఖీని కట్టి,తమ సోదరులకు దీర్ఘాయుష్షు,ఆనందం, శ్రేయస్సు లభించాలని ఆ భగవంతుడిని కోరుకుంటారు.ఈ ఏడాది ఆగస్టు 9న శ్రావణ పౌర్ణమి. నేడు రాఖీ పండుగ చేసు కోవడానికి అక్కచెల్లెళ్లు సిద్ధమవుతున్నారు.రక్షా బంధన్ అంటే "రక్షణ, బాధ్యత,సంరక్షణ బంధం" అని అర్థం.ఈ రోజున, సోదరీమణులు తమ సోదరుడి మణికట్టు చుట్టూ రాఖీ అని పిలువబడే ఒక దారాన్ని కడతారు.ఇది ప్రేమ,రక్షణకు ప్రతీక.

**- రాఖీ పండుగ..యొక్క పురాణం..**

రక్షా బంధన్ యొక్క మూలాలు శ్రీకృష్ణుడు,ద్రౌపది యొక్క ప్రసిద్ధ పురాణం నుండి ఉద్భవించాయి. గ్రంథాల ప్రకారం, శ్రీకృష్ణుడు తన వేలును కోసుకున్నప్పుడు ద్రౌపది ఆందోళనకు అతను చలించిపోయాడు. రక్తస్రావం ఆపడానికి, ఆమె తన చీర ముక్కను చించి అతని వేలికి చుట్టింది.అతను ఆమెను కాపాడతానని ప్రతిజ్ఞ చేశాడు.పండుగ రోజున, సోదరీమణులు రాఖీ, రోలి (పవిత్రమైన ఎర్ర దారం), బియ్యం గింజలు,స్వీట్లు, దీపం (దీపం)



తో థాలీని తయారు చేస్తారు.వారు హారతి నిర్వహిస్తారు.తమ సోదరుల నుదిటిపై తిలకం వేస్తారు రాఖీని కడతారు.సోదరులు, తమ సోదరీమణులను రక్షించడానికి ప్రతిజ్ఞ చేస్తారు. వారి ప్రేమకు చిహ్నంగా వారికి బహుమతులు లేదా డబ్బును అందిస్తారు.

**- అన్న ఆప్యాయతలు..చెల్లి అనురాగానికి ప్రతిక**

రాఖీ పండుగ సోదరులు మరియు సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత మరియు బంధాన్ని సూచిస్తుంది మరియు రక్షణ, సంరక్షణ మరియు గౌరవం అనే విలువలను ప్రోత్సహిస్తుందిబీ కుటుంబాలు బహుమతులు ఇచ్చిపుచ్చుకోవడానికి, నాణ్యమైన సమయాన్ని గడపడానికి,ప్రత్యేకమైన రుచికరమైన సుచికరమైన వంటకాలను తినడానికి కలిసి వస్తాయి.పండుగ శ్రావణ మాసం చివరి రోజున వస్తుంది.ఇది పౌర్ణమి రోజు.ఈ సంవత్సరం, పండుగను ఆగస్టు 9, 2025 శనివారం జరుపుకుంటారు.అదే రోజు ఉదయం 5:47 నుండి మధ్యాహ్నం 1:24 వరకు రాఖీ కట్టడానికి శుభ సమయం అని అర్చకులు పేర్కొన్నారు.

**- వివిధ ప్రాంతాల్లో..వివిధ రకాలుగా**

దేశవ్యాప్తంగా దీనిని భిన్నంగా జరుపుకుంటారు. ఉదాహరణకు పశ్చిమ బెంగాల్‌లో దీనిని 'ఝులన్ పూర్ణిమ' అని పిలుస్తారు. శ్రీకృష్ణుడు రాధను పూజిస్తారు.మహారాష్ట్రలోని కోలి సమాజంలోని ప్రజలు నరళి పౌర్ణిమ (కొబ్బరి దినోత్సవ వేడుక) తో పాటు రక్షా బంధన్‌ను జరుపుకుంటారు.

**- రక్తసంబంధం లేకున్నా... రాఖీ బంధంతో అనుబంధం**

ప్రస్తుతం నవీన ప్రపంచంలో పాశ్చాత్య ముసుగులో భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు అంతరించిపోతున్న తరుణంలో,సంస్కృతిని కాపాడే పండుగగా రాఖీ పండుగ నిలుస్తున్నది.రక్తసంబంధం లేకున్నా,మానవ సంబంధాల నేపథ్యంలో తాను దగ్గరి బంధువుగా రక్షణ బాధ్యుడిగా భావించే మహిళలు, సోదర భావంతో కుటుంబేతర పురుషులకు రాఖీ కట్టి రక్షాబంధనంగా మార్చుకోవడం జరుగుతుంది. దీంతో సమాజంలో సోదర సోదరీమణుల బంధం బలోపేతమై సమాజంలో మంచి సద్భావన నెలకొని బంధుత్వాలు,కుల మత బేధాలు లేకుండా ఐక్యత నెలకొంటున్నది.



## స్థానిక సంప్రదాయాలను ప్రజా చైతన్యం కోసం వినియోగించాలి

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య - పెద్దపల్లి ప్రతినిధి**

రాఖీ పండుగ వంటి స్థానిక సంప్రదాయాలను ప్రజా చైతన్యం కోసం వినియోగించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్లో జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష కు సంక్షేమ శాఖ లోనే అంగన్వాడీ టీచర్లు మహిళా సిబ్బంది రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం పంచినప్పటికీ, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలకు అది సరిగ్గా స్వీకరించక పోవడానికి పౌష్టికాహారం యొక్క ప్రాముఖ్యత పై ప్రజలలో అవగాహన లోపం ప్రధాన కారణంగా గమనిం చామని అన్నారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖలు ప్రచార కార్యక్రమాలు చేపట్టినప్పటికీ, ప్రజలు ప్రభుత్వ పథకాలను స్వీకరించడం లో నిర్లిప్తత ప్రదర్శిస్తున్నారని, బలహీనంగా ఉన్న పిల్లలు సాధారణ స్థితికి చేరుకోవడానికి అంగన్వాడీల ద్వారా 'బాలామృతం', 'బాలామృతం ప్లస్' వంటి పోషకాహార పొట్లాలను తల్లిదండ్రులకు అందజేసినా, వాటిని పిల్లలకు సరిగ్గా ఇవ్వడం లేదని ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని అన్నారు.ఈ సమస్యను అధిగమించేందుకు పోషణ బంధం' పేరిట రాఖీ పండగ సందర్భంగా ప్రత్యేక 'పోషణ రాఖీలు' తయారు చేయించి, వాటిని జిల్లాలోని అన్ని అంగన్వాడీ టీచర్లకు పంపిణీ చేశామని , ప్రతి అంగన్వాడీ టీచర్ తమ పరిధిలోని గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లల ఇళ్లకు స్వయంగా వెళ్లి, ఆ ఇంటిలోని పురుషులకు రాఖీ కట్టి, పోషకాహారం యొక్క అవసరాన్ని వివరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణకు పటిష్ట చర్యలు

### - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు
### -లాభసాటి పంట పై రైతులకు అవగాహన కల్పించాలి
### - పంట సాగు పై రైతుల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 939868240 ఏర్పాటు
### - ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలపై అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు తెలిపారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ లక్ష్యాల సాధన పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు మాట్లాడుతూ,మన దేశ అవసరాలకు సరిపడా వంట నూనె మన దగ్గర పండటం లేదని, విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఉందని, దీనివల్ల దేశానికి కోట్లలో నష్టం వస్తుందని అన్నారు. ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ పెరగడం వల్ల రైతులకు అధిక లాభం జరగడంతో పాటు దేశానికి కూడా ఎంతో మేలు చేకూరుతుందని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ పంట విస్తరణ కోసం ప్రభుత్వం అనేక సబ్సిడీలను అందిస్తుందని, రైతులకు అంతర్ పంటల ద్వారా మొదటి మూడు సంవత్సరాలు ఆదాయం లభిస్తుందని, మొక్కలు డ్రిప్ అంతర్ పంటల పై 4 సంవత్సరాల కాలంలో ప్రభుత్వం దాదాపు ఎకరానికి 52,000 వరకు సబ్సిడీ విడుదల చేస్తుందని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి 2 వేల ఎకరాలలో ఆయిల్ ఫామ్ పంట సాగు విస్తీర్ణం లక్ష్యం కాగా ఇప్పటివరకు 1135 ఎకరాల గల 322 రైతులు ఆయిల్ పంప్ అంట సాగుకు ఆసక్తి చూపించారని, 99 ఎకరాలలో ప్లాంటేషన్ పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ఆయిల్ పామ్ సాగుకు ఆసక్తిగా ఉన్న రైతుల రిజిస్ట్రేషన్, పరిపాలన మంజూరు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఆయిల్ పామ్ ప్లాంటేషన్ వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులను



ఆదేశించారు. ఆయిల్ పామ్ సాగుకు ఆసక్తి చూపుతున్న రైతుల వద్ద నుంచి మొక్కలు, డ్రిప్ ఏర్పాటుకు రైతుల వాటా డీడీలను సేకరించి సంబంధిత ఏజెన్సీల ద్వారా డ్రిప్ సౌకర్యం సత్వరమే అందేలా చూడాలని, నిర్దేశిత లక్ష్యం ప్రకారం ఆయిల్ పామ్ సాగు ప్లాంటేషన్ పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. 2022 సంవత్సరంలో బోయినపల్లి, ఇల్లంతకుంటా, ముస్తాబాద్, వీర్నపల్లి, తంగళ్ల పల్లి మండలాల్లో 292 మంది రైతులు 978 ఎకరాలలో ఆయిల్ ఫామ్ వేయగా, ఈ ఏడాది 450 టన్నులు లు వరకు రావచ్చని, ఇప్పటి వరకు 14 టన్నులు హార్వెస్టింగ్ చేశారని, టన్ను 18 వేల రూపాయల ధర లభించిందన్నారు. పంట దిగుబడి వస్తున్న రైతుల అనుభవాలను కొత్త రైతులకు తెలియజేయాలని . లాభసాటి ఆయిల్ పామ్ పంట సాగు పై రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఆయిల్ పామ్ పంట సంబంధించి రైతులు సలహాలు సూచనలు అందించేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 939868240 ఏర్పాటు చేశామని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి లత, హార్టికల్చర్ అధికారులు వి.గోవర్ధన్, లోకేష్, కంపెనీ ప్రతినిధులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు అండగా 'శుక్రవారం సభ'

### - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య -మానకొండూర్ :**

శుక్రవారం సభ వేదికగా మహిళలకు అన్ని రకాలసాయం, సమాచారం ఇస్తున్నామని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మానకొండూర్ మండలం అన్నారం గ్రామంలో శుక్రవారం సభ నిర్వహించారు. శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని ఏర్పాటుచేసిన వరలక్ష్మి పూజా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సభలో పలువురు మహిళలు "శుక్రవారం సభ" నిర్వహణ పట్ల తమ అభిప్రాయాలు వెల్లడించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ.. శుక్రవారం సభ ద్వారా మహిళల హక్కులు, చట్టాలలను అధికారులు తెలియజేస్తారని అన్నారు. ప్రతినెలా బీపీ, షుగర్ మాత్రలు అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో 40రకాల పరీక్షలు ఉచితంగా చేయించుకోవచ్చని తెలిపారు. పిల్లలను అంగన్వాడీలో చేర్పించాలని సూచించారు. చిన్నారులకు విద్యపై ఆసక్తి కలిగిస్తూ, వారిలో ఆలోచన పెంపొందించే క్రమంలో పూర్వ ప్రాథమిక విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులకు ధీటుగా అంగన్వాడీలకు వచ్చే పిల్లలను తీర్చిదిద్దుతూ, వారిలో సృజనాత్మకత




పెంపొందించేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు రక్తహీనత అరికట్టేందుకు చిన్నారులు, బాలింతలు, గర్భిణీలకు పౌష్టికాహారం అందజేస్తున్నామని, నిర్దేశించిన మేరకు ప్రతిరోజు క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు.అన్నారంలో 1544 మంది మహిళలకు గాను 1200 మంది ఆరోగ్య మహిళ పరీక్షలు చేయించుకోవడం సంతోషదాయకమని చెప్పారు. మిగిలిన వారు కూడా ఈ సదుపాయం వినియోగించుకోవాలని అన్నారు. గ్రామంలో బరువు తక్కువగా ఉన్న శిశువులు 14 మంది ఉన్నారని, వారి పట్ల అంగన్వాడి సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపి సాధారణ బరువు తీసుకువచ్చేలా చూడాలని అన్నారు.అనంతరం



గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన కలెక్టర్ చేతుల మీదుగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డి.ఎం.హెచ్.ఓ డా. వెంకటరమణ,ప్రోగ్రాం ఆఫీసర్ సనా,డిసిపిఓ పర్వీన్, సీడీపీవో శ్రీమతి,ఎంపీడీవో వరలక్ష్మి, మానకొండూరు మండల వైద్యాధికారి డా. సల్మాన్, సూపర్వైజర్ రమాదేవి, కార్యదర్శి అశ్విని, అంగన్వాడీ టీచర్స్ లక్ష్మీ,రాజేశ్వరి,అంజలి, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ కింద రూ.1.92 కోట్ల సాయం

**సూర్య - మానకొండూర్ :**

ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 17, 18వ విడతల్లో మానకొండూర్ నియోజకవర్గానికి కోటి 92 లక్షల 73 వేల 700 రూపాయలు మంజూరైనట్లు మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం మానకొండూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మానకొండూరు మండలానికి 208 మందికి లబ్ధిదారులకు 55 లక్షల 99 వేలు, శంకరపట్నం మండలానికి చెందిన 109 మందికి 28,80,500/- రూపాయలు, తిమ్మాపూర్ మండలానికి చెందిన 148 మందికి 42,17,000/- రూపాయలు, గన్నేరువరం



మండలానికి చెందిన 70 మందికి 18,73,000 రూపాయలు, బెజ్జంకి మండలానికి చెందిన 50 మందికి 13,52,000/- రూపాయలు, ఇల్లంతకుంట మండలానికి చెందిన 125 మందికి 33,52,000/- రూపాయలు మంజూరైనట్లు ఆయన వివరించారు. అందులో భాగంగానే వీటిని ఆయా మండలాలకు చెందిన లబ్ధిదారులకు చెక్కుల రూపంలో అందజేస్తున్నట్లు ఆయన వివరించారు. మానకొండూర్ నియోజకవర్గ నుంచి ఇప్పటివరకు 6,837 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తులు పెట్టుకున్నారని ఎమ్మెల్యే చెప్పారు. వీటిలో ఇప్పటి వరకు 75 శాతం మేరకు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సాయం మంజూరైనట్లు ఆయన వివరించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ముఖ్యమంత్రి నుంచి సాయం అందించే ప్రక్రియను వేగవంతం చేశామని ఆయన చెప్పారు.ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, తాళ్లపల్లి నరేష్, కొండ్ర సురేష్,మడుపు ప్రేమ్ కుమార్, గొల్లెన కొమరయ్య, మహేందర్, సహదేవ్, నాగిశెట్టి రాజయ్య, సాయిరి దేవయ్య, దూలం వీరస్వామి, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలోని ఎలబాక గ్రామంలో పీఏసీ చైర్మన్ మావూరపు విజయ భాస్కర్ రెడ్డి ఇంటి మొదటి అంతస్తులో గ్రామ స్వరాజ్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కుట్టుమిషన్(పెద్ద మేకర్స్) శిక్షణ కేంద్రాన్ని శుక్రవారం సంస్థ కరీంనగర్ జిల్లా కో - ఆర్డినేటర్ పుల్ల సుజాత ఆధ్వర్యంలో పీఏసీ చైర్మన్ మావూరపు విజయ భాస్కర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత మహిళలకు ఉచిత శిక్షణతో పాటు శిక్షణ అనంతరం సబ్సిడీ పై నాణ్యమైన కుట్టుమిషన్ ను అందజేస్తారని అన్నారు. ప్రతి గ్రామంలో నెలరోజుల పాటు శిక్షణ ఉంటుందని తెలిపారు. మొదటి బ్యాచ్ రెడ్డిపల్లి, రెండవ బ్యాచ్ నర్సింగాపూర్, మూడో బ్యాచ్ ఎలబాక లో ప్రారంభించామని చెప్పారు. ఏమైనా సందేశాలు ఉంటే ఈ నెంబర్లకు 91006-81183, 78427-39051 కి ఫోన్ చేసి పూర్తి వివరాలు తెలుసుకోగలరని సుజాత కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బలోని యాదవ్, పిల్లి రవి యాదవ్, తప్పేట రమేష్, ముదం రవి, మండల వాలంటరీ శిక్షకురాలు బరిని ఇందిరా, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యమే కుటుంబ ఆరోగ్యము

**- సిడిపిఓ సుగుణ**

**సూర్య, హుజురాబాద్ రూరల్**



కుటుంబంలో మహిళల పాత్ర కీలకమని, మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబ ఆరోగ్యంగా ఉంటుందని హుజురాబాద్ సిడిపిఓ సుగుణ అన్నారు. శుక్రవారం హుజురాబాద్ మండలం కందుగుల గ్రామం లో 'శుక్రవారం' సభ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మహిళలు కుటుంబ ప్రయోజన కోసం ఎంతో కష్టపడతారు కానీ వారి ఆరోగ్యం పైన శ్రద్ధ వహించరని అన్నారు. మహిళలకు ప్రభుత్వ పరంగా ఎన్నో రకాలుగా సంక్షేమ పథకాలు ఉన్నాయని, ముఖ్యంగా ఆరోగ్య విషయంలో ఆరోగ్య మహిళా ద్వారా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళల ఆరోగ్య రక్షణ కోసం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని మహిళలంతా ఉపయోగించుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి కాకుండా ప్రైవేటు ఆసుపత్రికి వెళితే వేలకు వేలు ఖర్చు అవుతాయని అన్నారు. పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి వారిని తప్పకుండా అంగన్ వాడి సెంటర్ కు పంపించి పౌష్టికాహారం తీసుకొని సంపూర్ణ ఆరోగ్యం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 0 నుంచి 18 సంవత్సరాలు లోపు పిల్లలు ఏదైనా సమస్యలు ఎదుర్కొంటే వారు గ్రామంలోని బాలల పరిరక్షణ కమిటీకి తెలియజేసి ఆ సమస్యను గ్రామ బాలల పరిరక్షణ కమిటీ ద్వారా జిల్లా అధికారులకు చేరే విధంగా చూడాలని అన్నారు. పిల్లలకు అత్యవసర పరిస్థితులలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098, హెల్ప్ డెస్క్ 9490881098 నెంబర్లకు కాల్ చేసి వారు తగిన సహాయం పొందాలని సూచించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ రాజశ్రీ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం సోషల్ వర్కర్స్ ఎం. రమేష్, పంచాయతీ కార్యదర్శి మధుకర్, అంగన్ వాడి టీచర్లు రజిత, పద్మ, స్వరూప, ఆశ కార్యకర్తలు స్వరూప, స్వప్న, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ లో కమెడియన్ షార్ట్ ఫిలిం షూటింగ్

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని న్యూ కాకతీయ పాఠశాలలో కమెడియన్ షార్ట్ ఫిలిం షూటింగ్ శుక్రవారం జరిగింది. కరీంనగర్ కు చెందిన ఎన్నారై ఆశిష్ తను నిర్మాత, దర్శకత్వ వహిస్తున్న కమెడియన్ చిన్న సినిమా షూటింగ్ హుజురాబాద్ లో రెండు రోజులపాటు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మాత, దర్శకుడు ఆశిష్ మాట్లాడుతూ ఒక పిల్లవాడి ప్రతిభ ఇతరులు ప్రోత్సాహం ఇస్తే ఎలా అభివృద్ధి చెందుతారో, ప్రోత్సాహం ఇవ్వని పక్షంలో కసితో గొప్పవాడిగా మారే ఒక యువకుడి వృత్తాంతమే కమెడియన్ కథ అని అన్నారు. ఈ చిన్న సినిమా షూటింగ్ ఎక్కువ భాగం అమెరికాలో జరిగిందని, హీరో చిన్నప్పటి సన్నివేశాల గురించి హుజురాబాద్‌లో షూటింగ్ చేశామని, డబ్బింగ్, ఇతర కార్యక్రమాలు పూర్తయిన తర్వాత డిసెంబర్ నెలలో ఓటీటీలో దీనిని విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకతీయ కరస్పాండెంట్ బి. రాజ్ కుమార్, శ్రీజన్, విశాల్, కెమెరామెన్ తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక వరలక్ష్మి వ్రతం

**సూర్య, వీణవంక**



వీణవంక శివాలయంలో, నర్సింగాపూర్ గ్రామంలోని శ్రీ హరి హర క్షేత్రం నందు శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం పర్వదినం భక్తిశ్రద్ధలతో భక్తులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు దండం రాజు, ఫణీంధర్ రావు శర్మ ఆధ్వర్యంలో గ్రామంలోని మహిళలతో శ్రీ ఉమామహేశ్వరి దేవి, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించారు. తదుపరి భక్తులందరూ సామూహికంగా కుంకుమ పూజలు చేసుకుని మహిళా భక్తులు ఒకరికి ఒకరు వాయినాలు ఇచ్చుకొని అమ్మవారి యొక్క తీర్థప్రసాదాలు భక్తిశ్రద్ధలతో స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు, దేవస్థాన పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

## పారమిత విద్యాసంస్థల్లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**సూర్య, కరీంనగర్**



స్థానిక నగరంలోని పారమిత విద్యాసంస్థల్లో ఘనంగా రక్షా బంధన్ వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఎకో ఫ్రెండ్లీ రాఖీల పోటీలు నిర్వహించారు. విద్యార్థుల సృజనాత్మకతను ప్రోత్సహించే విధంగా వివిధ రంగురంగుల దారాలు, పూసలు మరియు ఇతర అలంకరణ సామగ్రిని ఉపయోగించి అందమైన ఆకృతులలో తయారు చేసి పలువురిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాలలో చైర్మన్ డాక్టర్ ఈ .ప్రసాదరావు మాట్లాడుతూ ప్రేమ, కరుణ మరియు ఐక్యత యొక్క ముఖ్యమైన విలువలను చాటేది ఈ రాఖీ పండగ అని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా పాఠశాల వాతావరణానికి ఆనందం, ఉత్తేజాలు అందించడమే కాకుండా విద్యార్థులలో సాంస్కృతిక,సృజనాత్మక అవగాహన కలుగుతుందని అన్నారు. అదేవిధంగా విద్యార్థులకు,వారి తల్లిదండ్రులకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు,ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.



## కరీంనగర్ జిల్లా కేంద్ర గ్రంథాలయానికి పుస్తకాల వితరణ

**సూర్య, కరీంనగర్**

కరీంనగర్ కు చెందిన ప్రముఖ కవి, రచయిత, విమర్శకుడు, తెలుగు భాషోపాధ్యాయుడు కూకట్ల తిరుపతి రచించిన, సంపాదకత్వం వహించిన సుమారు ఇరవై వేల రూపాయల విలువచేసే పుస్తకాలను కరీంనగర్ జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు సత్తు మల్లేశంకు శుక్రవారం రోజున అప్పగించారు. ఈ పుస్తకాలను జిల్లాలోని అన్ని ప్రభుత్వ గ్రంథాలయాలకు పంపిణీ చేసి పాఠకులకు అందుబాటులో ఉంచాలని కోరారు. తన ఏకైక కుమారుడు కూకట్ల సాయిభారవి జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ పుస్తక వితరణను చేసినట్లు తెలిపారు. ఇందులో కూకట్ల తిరుపతి రచించిన మొలాటు కవిత్వ సంపుటి, జల్లెడ వ్యాసాలు, తెలుగుబడి బాలవాచకంతో పాటు తిరుపతి సంపాదకత్వం వహించిన నల్లాలం పూలు గంగారం బడి పిల్లల కవిత్వం, ఆట కోయిలలు సుల్తాన్పూర్ బడి పిల్లల కథలు, ఎన్నీల ముచ్చట్లు ఐదేళ్ల పండగ ప్రత్యేక వ్యాసాల సంచిక, సాహితీ సోపతి పదేండ్ల పండగ సంచిక, వనరుల విధ్వంస వ్యతిరేక కవిత్వం, బాలల దినోత్సవ కవితా సంకలనం, మహిళా దినోత్సవ కవిత్వ సంకలనం, వద్దాల కిషన్ యాదిలో కవిత్వం, ఎన్నీల ముచ్చట్లు తదితర పుస్తకాలను ఒక్కోటి పన్నెండు పుస్తకాల చొప్పున ఉచితంగా గ్రంథాలయానికి అందించారు. ఈ సందర్భంగా కూకట్ల తిరుపతి కవిని కరీంనగర్ జిల్లా కేంద్ర గ్రంథాలయం అధ్యక్షులు సత్తు మల్లేశం అభినందించారు. ఈ కార్యక్రమంలో కూకట్ల సాయి భారవి, గ్రంథాలయ సిబ్బంది తాళ్లపల్లి రాజమల్లు, పిల్లి రవి, రామ్మోహన్, అడప సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## 104 ఉద్యోగులకు కొనసాగింపు ఉత్తర్వులు ఇవ్వాలని వినతి

**సూర్య, హుజురాబాద్**



ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న 104 ఉద్యోగులకు కొనసాగింపు ఉత్తర్వులు ఇవ్వాలని కోరుతూ హుజురాబాద్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు కు 104 ఉద్యోగులు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 2025 వరకు తాము విధులు కొనసాగించామని, ఏప్రిల్ 2025 నుండి తమను కొనసాగించే ఉత్తర్వులు ఇవ్వలేదని అన్నారు. గత ఐదు నెలలుగా కొనసాగింపు ఉత్తర్వులు లేక జీతాలు అందడం లేదని అన్నారు. జీతాలు లేక తమ కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. కొందరికి మాత్రమే కొనసాగింపు ఉత్తర్వులు వచ్చాయని, మిగిలిన వారందరికి వెంటనే కొనసాగింపు ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం పట్టించుకోకపోతే విధులను బహిష్కరిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజీరు, చంద్రశేఖర్, రమేష్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అభయాంజనేయ స్వామి 18వ వార్షికోత్సవ వేడుకలు

**సూర్య, సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల శ్రీ అభయాంజనేయ స్వామి త్రయాగ్నిక త్రయహిక ఏకకుండాత్మక అష్టాదశ వార్షికోత్సవ వేడుకలు అంగ రంగ వైభవంగా జరిగాయి. భక్తులు భారీగా తరలి వచ్చి వేడుకల్లో పాల్గొన్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని మూడవ వార్డు విద్యానగర్ శ్రీ అభయాంజనేయ స్వామి 18వ వార్షికోత్సవం సందర్భంగా నేటి ఉదయం నుంచి పలు కార్యక్రమాలు నిర్వహించారు. స్థానాచార్యులు కృష్ణమాచార్యులు, అజ్ఞాచార్యులు వేణు, మాధవా చార్యులు, రంగాచార్యులు నేతృత్వంలో ఈ వేడుకలు నిర్వహించారు. యాగశాల ప్రవేశం శాంతి పాఠం సుందరకాండ హోమం, పూర్ణాహుతి, బలిహరణం, చక్రతీర్థం,నవ కలశ స్థాపన మంగళ శాసనం తదితర కార్యక్రమాలు నిర్వహించారు.

# సేవ ద్వారానే రాజకీయాలలో గుర్తింపు

## - 203 కోట్ల నిధులతో నూతన ఆసుపత్రి మంజూరు - ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

## - 88 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ

**సూర్య జగిత్యాల:**

ప్రజలకు సేవ చేయడం ద్వారానే తాను రాజకీయాలలో గుర్తింపు సాధించగలిగానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల మోతే పార్టీ కార్యాలయం లో జగిత్యాల పట్టణం,రూరల్,అర్బన్ మండలాలకు చెందిన 88 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 36 లక్షల 66వేల రూపాయల విలువగల చెక్కులను శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి అండగా సీఎం సహాయ నిధి చెక్కులు ఒక వరం అని, అందించడం ప్రభుత్వం తన బాధ్యతగా పనిచేస్తుందన్నారు. జగిత్యాల కు మెడికల్ కాలేజీ మంజూరు చేసుకొని రాష్ట్రములో మొదటి అనుమతి జగిత్యాల కు తీసుకురావడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యదిక పల్లె దవాఖానాలు జగిత్యాల నియోజకవర్గానికి మంజూరు చేయటం



జరిగిందని, 20కోట్ల నిధులు మెడికల్ కాలేజీ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి మంజూరు చేశారని వెల్లడించారు. జగిత్యాల లో 203 కోట్ల తో నూతన ఆసుపత్రి ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ముఖ్య మంత్రి ,వైద్య ఆరోగ్యశాఖ మంత్రి కి నూతన ఆసుపత్రి ఏర్పాటుపై జగిత్యాల ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. కొత్త రేషన్ కార్డులు మంజూరు తో ప్రజలకు ఆహార భద్రత,సంక్షేమ పథకాలు అందుతాయనీ, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు తో సొంతింటి కల సాకారం కానుంది అన్నారు. నూకపల్లి లో అసంపూర్తి గా ఉన్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిధులు మంజూరు తో నిరుపేదలకు లబ్ది చేకూరుతుం దనీ, అభివృద్ధి విషయంలో అందరూ కలిసి పనిచేయాల%అఱ% కోరారు. అభివృద్ధికి అడ్డు పడితే ప్రజలు క్షమించరనీ, రోగం వచ్చాక చికిత్స కన్నా ముందు జాగ్రత్తలు తీసుకోవడం ఉత్తమం అన్నారు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. మత్తుపదార్థాల వాడకం లో పిల్లల విషయంలో తల్లి దండ్రులు ఒక కంట కనిపెట్టి వారి జీవితాలు సరైన మార్గంలో వెళ్లేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం మాజీ ఏఎంసి ఛైర్మెన్ లు దామోదర్ రావు,నక్కల రాధ రవీందర్ రెడ్డి,బాలే శంకర్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, దుమాల రాజ్ కుమార్, కూతురు రాజేష్, తిరుపతి, తిరుమలయ్య, ఆజం, నక్కల రవీందర్ రెడ్డి, ఎల్జి రమేష్, సుధాకర్, బిక్షపతి, తాజా మాజీ కౌన్సిలర్ లు,సర్పంచ్లు, ఎంపీటీసీ లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముందస్తు రాఖీ వేడుకలు

**సూర్య, చొప్పదండి**

అన్నా చెల్లెళ్ళ, అక్కా తమ్ముళ్ళ అపురూప బంధానికి ప్రతీకగా జరుపుకునే రాఖీ పండుగ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి స్వరూప ఆధ్వర్యంలో ముందస్తు రాఖి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం లో మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు చిలుముల స్వప్న,అర్నకొండ గ్రామ మహిళా అధ్యక్షురాలు గర్శకుర్తి సునీత ,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిజనపురం చందు,మార్కెట్ వైస్ చైర్మన్ మునీగాల రాజేందర్,జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్,నాయకులు తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపీపీ మునీగాల చందు గౌడ్,నేరుమట్ల మల్లేశం, కళ్లెం రవీందర్ రెడ్డి, పెరుమండ్ల రవీందర్ గౌడ్, జాతరకొండ ఒద్దయ్య,జక్కుల అనిల్ కుమార్,జక్కుల జనార్ధన్,పేరుకా శ్రీనివాస్,బండారి రాజేష్,ఎండీ రజాక్ ,ఖాజు కార్యకర్తలు పాల్గొన్నారు.



## నిబంధనల మేరకు ఇంటి నిర్మాణం చేపట్టాలి

### - మున్సిపల్ కమిషనర్ మనోహర్

**సూర్య,రాయికల్**

ప్రభుత్వ నిబంధనల మేరకు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు ఇంటిని నిర్మించుకోవాలని మున్సిపల్ కమిషనర్ మనోహర్ అన్నారు.శుక్రవారం రాయికల్ పట్టణంలోని 10,12వ వార్డులో,మండలంలోని కొత్తపేట్,వీరాపూర్ గ్రామంలో ఎంపీడీవో చిరంజీవి ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసి,ఆన్లైన్ చేశారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వారు సూచించిన స్థలాన్ని చదును చేసి ఇంటి నిర్మాణం చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి లబ్ధిదారులు 400 స్క్వేర్ ఫీట్స్ కు తగ్గకుండా 600 స్క్వేర్ ఫీట్స్ కు పెరగకుండా ఇంటి నిర్మాణం చేపట్టాలని సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు స్థానిక మున్సిపల్ వార్డు అధికారులు, పంచాయతీ కార్యదర్శులు అవగాహన కల్పించి ఇంటి నిర్మాణం చేపట్టేలా సూచనలు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వెంకటి,మున్సిపల్ వార్డు అధికారులు రజాక్, గంగారెడ్డి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు బాపురపు నరసయ్య,మచ్చ శేఖర్, బాపురపు రాజీవ్,కొత్తపెల్లి గోపాల్,కడకుంట్ల నరేష్,బత్తిని నాగరాజు, కాటిపల్లి రాజశేఖర్,చింతల పెల్లి గంగారెడ్డి,సోమ వెంకటేష్,పంచాయతీ కార్యదర్శి స్వర్ణ,నాయకులు శివ,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.




## ఆవేశంతోనే వృద్ధురాలి హత్య

**సూర్య కొడిమ్యాల**

కాంగ్రెస్ సీనియర్ నేత ఫ్యాక్స్ చైర్మన్ రాజానర్సింగరావు తల్లి ప్రేమలత 67 సం. హత్య కేసులో నిందితుడు రఘునందన్ రావును పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు కొడిమ్యాల పోలీస్ స్టేషన్ లో జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ విలేకరుల సమావేశం లో కేసు వివరాలు వెల్లడించారు. వ్యక్తిగత కారణాల వల్లనే నిందితుడు హత్య చేసినట్లు ఒప్పుకున్నట్లు తెలిపారు కొన్ని నెలల క్రితం నిందితునికి మృతురాలికి గొడవ జరగగా పంచాయతీ పెట్టి నిందితుడితో మృతురాలికి క్షమాపణ చెప్పించారు అని. అప్పటి నుండి రఘునందన్ ప్రేమలతపై కక్ష పెంచుకున్నాడు. ఈ క్రమంలో బుధవారం జగిత్యాల వెళ్లిన మృతురాలు రాత్రి ఊర్లో బస్సు దిగింది రోడ్డుపై నడుచుకుంటు వెళ్తున్న సమయంలో కనిపించిన రఘునందన్ ని చూసి బూతులు తిట్టడం తో అప్పటికే ఆమెపై కోపంతో ఉన్న రఘునందన్ కర్రతో ప్రేమలత తలపై బలంగా కొట్టగా కింద పడిపోగా తర్వాత బండరళ్ళతో కొట్టి హతమార్చాడు. తర్వాత శవాన్ని ఆమె ఇంటి పక్కనే గల కుండీలో వేసి వెళ్ళిపోయాడు.కాగా పోలీసులు నిందితుడి వద్ద నుండి రక్తపు మరకల బట్టలు, చెప్పులు, సెల్ ఫోన్ స్వాదినం చేసుకుని రిమాండ్ కు తరిలించినట్లు వెల్లడించారు.

## ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి నూతన ఉత్సవ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ

**సూర్య ,హుజూరాబాద్**



హుజూరాబాద్ పట్టణ శివారులోని కేసీ క్యాంపులో గల వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి, సుద ర్శణ నారసింహ ఉత్సవ మూర్తి ప్రతి ష్టాపన మహోత్సవం అంగరంగ వైబ వంగా జరిగింది. కాగా నూతన ఉత్సవ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ పూజా కార్యక్ర మాలు మంగళవారం నుండి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వేద పండితులు నిఖిలాచార్యులు, నందకిశోరాచార్యులు, శ్రీహర్షచార్యులు, సుదర్శనా చార్యులు, రామాచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం ఆలయంలో ప్రాయశ్చిత్త హోమం, మహా పూర్ణాహుతి, ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాల తో పాటు, నేత్రోన్మలనం, కుంభప్రోక్షణ, ద్రిష్టి కుంభ, శాంతి కళ్యాణం, ఋత్విక్ గరణం, మహదాశీర్వచనం, తీర్థప్రసాద గోష్ఠి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గూడూరు మోహన్ రెడ్డి దంపతులతో పాటు, ఉపాసి సురేందర్ దంపతులు తోపాటు భక్తులు పాల్గొన్నారు.

## భారీ వర్షానికి చెరిగిన గూడు..

### - నిరాశ్రయురాలైన వృద్ధురాలు - తప్పిన పెను ప్రమాదం

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలో గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పెంకుటిల్లు కూలిపోగా వృద్ధురాలు నిరాశ్రయురాలైంది. గ్రామానికి చెందిన జల్లి పోచవ్వ భర్త లస్మయ్య 20 ఏండ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా ఆమె కుమారుడు సత్యం-అరుణ దంపతులతో ఉంటుంది. సత్యం దినసరి కూలీగా కుటుంబాన్ని పోషించుకుంటుండగా, ఆర్థికంగా ఇబ్బందులవుతున్నాయని బతుకుదెరువు నిమిత్తం నెల క్రితం అప్పు చేసి దుబాయ్‌కి వెళ్ళాడు. పోచవ్వ తన కోడలు అరుణతో కూలిపోతున్న మట్టిగోడలతో ఉన్న పెంకుటింట్లోనే ఉంటుంది. గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పెంకుటిల్లు కూలిపోయింది. అయితే ఆ సమయంలో వారు పక్క గదిలో ఉండడంతో పెను ప్రమాదం తప్పింది. అసలే అప్పులు చేసి గల్ఫ్ బాట పట్టిన కొడుకు అప్పు తేర్చేందుకు ఇబ్బందులు పడుతున్న క్రమంలో నిలువ నీడ లేని పరిస్థితి ఎదురవ్వడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ప్రభుత్వం స్పందించి వారిని ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

## కరీంనగర్ బస్ స్టేషన్లో రద్దీని పరిశీలించిన రీజనల్ మేనేజర్

**సూర్య కరీంనగర్**



రాఖీ పౌర్ణమి సందర్భంగా కరీంనగర్ డా. బి.ఆర్. అంబేద్కర్ బస్ స్టేషన్‌లో ప్రయాణీకుల రద్దీని రీజనల్ మేనేజర్ బి. రాజు, డిప్యూటీ రీజనల్ మేనేజర్ ఎస్. భూపతి రెడ్డి పరిశీలించారు. నిజామాబాద్, గోదావరిఖని, మంథని, మంచిర్యాల, సిరిసిల్ల, వేములవాడ, హుజురాబాద్, హన్మకొండ ప్లాట్‌ఫారాలను సందర్శించి, రద్దీకి అనుగుణంగా తగినన్ని బస్సులు అందుబాటులో ఉంచాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్శనలో బస్ స్టేషన్ సూపర్వైజర్ రామకృష్ణ, కంట్రోలర్ రాజయ్య, సెక్యూరిటీ విభాగానికి చెందిన లక్ష్మిరాజం పాల్గొన్నారు.

## విశ్వశాంతి పాఠశాలలో "రక్షాబంధన్" వేడుకలు.

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణం లోని విశ్వశాంతి పాఠశాలలో "రక్షాబంధన్" వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినిలు అందరూ సోదర భావంతో తమ తోటి విద్యార్థులకు"నాకు నీవు రక్ష,నీకు నేను రక్ష, మనమిద్దరం దేశానికి రక్ష" అంటూ రాఖీలు కట్టారు. పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ రాఖీ,రక్షా బంధన్ లేదా రాఖీ పౌర్ణమి అని పిలిచే ఈ పండుగను కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి లేదా జంద్యాల పూర్ణిమ అని కూడా పిలుస్తారనీ.అన్నాచెల్లెళ్లు లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారనీ అన్నారు.అన్నకుగాని, తమ్మునికిగాని ప్రేమ సూచకంగా సోదరి కట్టే రాఖీ అని పిలిచే,ఒక పట్టీని కట్టడం ఈ పండుగ ప్రాధాన్య విశేషం అని,రాఖీ అనగా రక్షణ బంధం.ఇది అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్ళు జరుపుకునే మహోత్తరమైన పండుగ అని,చెల్లి తన అన్నయ్య మహోన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు కట్టేదే ఈ రాఖీ అని,సాధారణంగా జంధ్యాన్ని ధరించేవారు ఈ రోజునే పాతది వదిలి కొత్త దానిని ధరిస్తారనీ,ఉపనయనం అయిన వారు జంధ్యాల పౌర్ణమి రోజు గాయత్రీ పూజచేసి కొత్త య్ఙపవీతాన్ని ధరించి పాతది తీసివేస్తారనీ విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్ ఉపాధ్యాయులు మహేష్,రంజిత్ ,అప్సర్,షారు, రజిత,సంజన, ఇందుజ, శ్రీజ,స్రవంతి, మమత,మంజుల,మౌనిక, కవిత,లావణ్య,నిహారిక ,అనూష, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి.

## - రోడ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి - ఎమ్మెల్యే సంజయ్ కుమార్.

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణ పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు చేపట్టాలని, పట్టణంలో నూతనంగా మంజురైన రోడ్ల విషయంలో త్వరిత గతిన పనులను పూర్తి చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అధికారులను కోరారు. జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జగిత్యాల పట్టణ పురపాలక సంఘం అధికారులతో శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ ,అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ బి ఎస్ లత తో కలిసి అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు పట్టణ పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించాలని,తడి పొడి చెత్త సేకరణ పై మున్సిపల్ అధికారులు, వార్డు



అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రెవెన్యూ,శానిటరీ విభాగం చిత్త శుద్ధి తో పనిచేయాలన్నారు. నూతన నిర్మాణాల విషయం లో లేవుట్,చట్ట బద్ద అనుమతి తోనే నిర్మాణాలు చేపట్టాలని,వార్డు అధికారి నిరంతర పర్యవేక్షణ ఉండాలని,సమస్య ఉంటే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి అన్నారు.బీట్ బజార్ లో 4 కోట్ల 50 లక్షలతో నిర్మించిన వేజ్ నాన్ వెజ్ మార్కెట్ ప్రారంభోత్సవం,పెండింగ్ పనుల పూర్తి కి చొరవ తీసుకోవాలని,అతి త్వరలో ప్రారంభించే విధంగా చర్యలు తీసుకో వాలని సూచించారు. పట్టణంలో జరుగ ుతున్న, వాయిదా పడిన పనుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉండాలి.అవసర మైతే ఉన్నత అధికారుల అనుమతి తీసుకొని వార్డులో ఇతర ప్రదేశాలలో మార్పు చేయాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన,%ణజు % ఆనంద్, మెప్మ %ఖుశీ% శ్రీనివాస్,%ూజు% లు శరన్,అనిల్, రెవెన్యూ, ఇంజనీర్ అధికారులు,శానిటరీ విభాగం,టౌన్ ప్లానింగ్ అధికారులు,మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గ్రీన్ వుడ్ లో ముందస్తు రాఖీ పండుగ

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని శ్రీ గ్రీన్ వుడ్ పాఠశాలలో అన్నదమ్ముల, అన్నాచెల్లెళ్ల బంధాన్ని ప్రతిబింబించే విధంగా రాఖీ పండుగ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ మహేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో సాంప్రదాయాల పట్ల గౌరవం,మానవీయ విలువలు పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని వివరించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కాకర శ్రీనివాస్ రెడ్డి,అకాడమీ డైరెక్టర్ యజ్ఞశ్రీ,,అనిత హెడ్మాస్టర్ రాజేష్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బోరు మోటర్ ఎత్తుకెళ్లిన దొంగలు

### - ఎస్సై వేముల లక్ష్మన్

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం బావు సింగ్ నాయక్ తండ గ్రామంలో గ్రామ పంచాయతి కీ సంబంధించిన బోరు మోటార్ ఎవరు గుర్తు తెలియని దొంగలు ఎత్తుక వెళ్ళారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. గ్రామాల్లో తెలియని వ్యక్తులు ఎవరైనా అనుమానం స్పదంగా కనబడిన, వచ్చినట్లు అయితే 8712656376 ,8499835160 సెల్ ఫోన్ నెంబర్ లకు ఫోన్ చేయగలరని ఎస్సై వేముల లక్ష్మన్ తెలిపారు . వీరి వెంట కానిస్టేబుల్ సాయి కుమార్ ఉన్నారు.

## హైదరాబాద్ తరలి వెళ్లిన బీజేపీ నాయకులు

**సూర్య గన్నేరువరం**



ఫోన్ టాపింగ్ పై సిట్ విచారణలో భాగంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అన్న హైదరాబాదులోని దిల్కుషా గెస్ట్ హౌస్ కు విచారణకు హాజరైన సందర్భంగా వారికి మద్దతుగా గన్నేరువరం మండల బిజెపి అధ్యక్షులు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో నాయకులు హైదరాబాద్ తరలి వెళ్లడం జరిగింది ఈ కార్యక్రమంలో నాయకులు సొల్లు అజయ్ వర్మ ఎలేటి చంద్రారెడ్డి పుల్లెల రాము విలాసారం రామచంద్రం పంబాల రాజశేఖర్ బండి తిరుపతి అటికం రామచంద్రం కాంతాళ రాజిరెడ్డి కొంకటి సాయి గణేష్ సాయి దీపు ఎల్ఐటి శేఖర్ రెడ్డి కూన ప్రశాంత్ బద్దం సన్నీ రెడ్డి నూనె రాజేందర్రెడ్డి సుంకరి శ్రీను వడ్ల తేజ తదితరులు తరలి వెళ్లారు.

## రాఖీ పండుగకు సింగరేణి సంస్థలో సెలవు ప్రకటించాలి

### - టిబిజికెఎస్ నాయకుల వినతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో ఈ నెల శనివారం రాఖీ పండుగ సందర్భంగా వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించాలని హైదరాబాదులోని సింగరేణి భవన్‌లో సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నేనావత్ బలరాం నాయక్, డైరెక్టర్(పా) గౌతమ్ పోట్రు కి శుక్రవారం టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రాంమూర్తి వినతిపత్రం అందజేశారు. గాంధీ జయంతి, దసరా పండుగలు ఒకే రోజున రావడం వలన కార్మికులు పిహెచ్ డి అమలు కాక ఆర్థికంగా నష్టపోతున్నారని, అదేవిధంగా కంపెనీ ఉత్పత్తికి కూడా అంతరాయం కలుగుతుందన్నారు. కోల్ ఇండియా యాజమాన్యం రాఖీ దినోత్సవాన్ని వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించినందున సింగరేణిలో కూడా అమలుపరచాలని కోరారు. సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల మనోభావాలను అర్థం చేసుకుని, సత్వరమే సానుకూల నిర్ణయం తీసుకుని, సింగరేణి వ్యాప్తంగా ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

## ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో మహా పుష్పార్చన

**సూర్య సిరిసిల్ల టౌన్**



పవిత్ర శ్రావణమాసాన్ని పురస్కరిం చుకొని సిరిసిల్ల ఆర్యవైశ్య సంఘంలో మహా పుష్పార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.శ్రావణ మాసాన శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని సిరిసిల్ల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి మహా పుష్పార్చన శ్రీ వాసవి పారాయణం లలితా సహస్రనామార్చన, కుంకుమార్చన,సుహాసిని పూజ ఘనంగా నిర్వహించారు.వేదమూర్తులైన బ్రాహ్మణోత్తమ సమక్షంలో ఈ మహా కుంకుమార్చన చేపట్టగా మహిళలు భారీగా తరలివచ్చి కుంకుమ పూజలో పాల్గొన్నారు.

## ఘనంగా ముందస్తు రాఖీ పండుగ వేడుకలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం నర్సింగాపూర్ శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానం కమిటి సభ్యుల ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమం భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో రాఖీ పండుగకు ముందుగానే వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులు ఒకరికొకరు రాఖీలు కట్టుకున్నారు. భక్తులు ఆలయాలకు వెళ్లి స్వామివారిని దర్శించుకుని, రాఖీలు కట్టుకున్నారు. కొందరు భక్తులు తమ సోదరులకు రాఖీలు కట్టి, మిఠాయిలు తినిపించారు. మరికొందరు తమ స్నేహితులు, బంధువులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వామివారికి ప్రీతికరమైన వస్తువులను సమర్పించి, తమ సోదర ప్రేమను చాటుకున్నారు. రాఖీ పండుగ సందర్భంగా నర్సింగాపూర్ లో పండుగ వాతావరణం నెలకొంది.

## 11 అక్రమ ఇసుక డంప్ సీజ్

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య - పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లాలో 11 అక్రమంగా ఇసుక డంప్ లను సీజ్ చేసి మూసివేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం ప్రాంతంలో 5 ఇసుక డంప్ లు, మంథని ప్రాంతంలో 3 ఇసుక డంప్ లు, శ్రీరాం పూర్, రామగిరి, ధర్మారం మండ లాల్లో ఒక్కో అక్రమ ఇసుక డంప్ మొత్తం 11 అక్రమ ఇసుక డంప్ లను గుర్తించి సీజ్ చేయడం జరిగిందని అన్నారు. అక్రమ ఇసుక రవాణా చేసే వారిపై సంబంధిత సెక్షన్లతో ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయడం జరిగిందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పేరుతో అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని పాముల పేట మేడిపల్లి ఇసుక రీచ్ లను శాశ్వతంగా మూసి వేస్తున్నామని అన్నారు.

## గురుకుల విద్యార్థులకు వైద్య పరీక్షలు

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



ఎల్లారెడ్డిపేట మండలం దూమాల గురుకుల పాఠశాలలో డాక్టర్ సారియా ఆధ్వర్యంలో విద్యార్థులకు శుక్రవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. సుమారు 63 మంది విద్యార్థులకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. అలాగే నలుగురికి రక్త నమూనాలు సేకరించి ఆర్డిటి చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు సీజనల్ వ్యాధుల పట్ల, పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఈ వైద్య శిబిరంలో సూపర్ విసిరి ఎన్.పద్మజ, ఎంఎల్ హెచ్ పి శిల్ప, హెల్త్ అసిస్టెంట్ బాబు , ఏఎన్ఎం, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## పట్టణ ప్రకృతి వనాన్ని అభివృద్ధి చేయాలి

### - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్**



నగరంలోని కరీంనగర్-సిరిసిల్ల బైపాస్ రోడ్ లో గల బృహత్ పట్టణ ప్రకృతి వనాన్ని అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మున్సిపల్ అధికారులకు సూచించారు.ఈ వనాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మున్సిపల్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ వనాన్ని మరింత అభివృద్ధి చేయాలని, ఇక్కడ ఉన్న నీటి కొలనులను అభివృద్ధి చేసి కలువ మొక్కలతోపాటు రకరకాల పూల మొక్కలు నాటాలని సూచించారు. కొత్తగా నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని, ఖాళీ స్థలంలో మరిన్ని మొక్కలు నాటాలని అన్నారు. పట్టణ ప్రకృతి వనాన్ని సందర్శకులకు అనుకూలంగా తీర్చిదిద్దాలని అన్నారు. అనంతరం ఈ వనంలో కలెక్టర్, కమిషనర్ మొక్కలు నాటారు.

## ముందస్తు రక్షాబంధన్ వేడుకలు

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం గర్జనపల్లి బంగిరెడ్డి తండా ఎంపీపీ ఎస్ పాఠశాలలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయు లు తిరుపతి , ఉపాధ్యాయురాలు కావేరి, రజిత, దేవీ ,వినీత, తదితరులు పాల్గొన్నారు.

## నేడే మార్కండేయ దేవాలయంలో జంధ్యాల పౌర్ణమి

**సూర్య సిరిసిల్ల టౌన్**

పద్మశాలీల ఆరాధ్య దైవం శ్రీ శివ భక్త మార్కండేయ దేవాలయంలో శనివారం రోజున జంధ్యాల పౌర్ణమి వేడుకలు వైభవంగా జరుగుతాయి.మార్కండేయ దేవాలయ ప్రాంగణాన్ని సర్వంగ సుందరంగా తీర్చిదిద్దారు. నేడు ఉదయం మార్కండేయ యజ్ఞంతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయని నిర్వాహకులు మండల సత్యం తెలిపారు.యజ్ఞం అనంతరం జంధ్యాల యజ్ఞోపవీతం జరుగునని, సాయంత్రం నాలుగు గంటలకు మార్కండేయని శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

# కార్లను కుదవ పెట్టి మోసాలకు, బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

## - నాలుగు కార్లు స్వాధీనం, ఒక సెల్ ఫోన్ సీజ్

## - నిందితుడి వివరాలు వెల్లడించిన ఏసిపి మడత రమేష్

**సూర్య-గోదావరిఖని:**
సులువైన మార్గంలో డబ్బులు సంపాదించడంపై కొంతమంది అక్రమాలకు పాల్పడుతున్నారు. కొత్త పంథాలు వెతుకుతూ అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు. చివరకు అడ్డంగా దొరికి జైళ్లో ఊచలు లెక్కపెడుతున్నారు. తాజాగా గోదావరిఖని పట్టణంలో కార్లను కుదవ పెట్టి చీటింగ్ తో పాటు బెదిరింపులకు పాల్పడుతున్న ముగ్గురి అక్రమాలను పోలీసులు వెలుగులోకి తీసుకువచ్చారు. ఈ మేరకు గోదావరిఖని ఏసిపి మడత రమేష్ శుక్రవారం సాయంత్రం ఇక్కడి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నిందితుల వివరాలు వెల్లడించారు. గోదావరిఖని పట్టణం ఎల్బీనగర్ కు చెందిన మారుపెల్లి ప్రణయ్ భాస్కర్ అనే కారు డ్రైవర్ కొంతమంది నుంచి కార్లను కిరాయికి తీసుకొని ఇవ్వడం లేదనే ఫిర్యాదు మేరకు గోదావరిఖని వన్ టౌన్ పోలీసులు విచారణ చేపట్టినట్లు తెలిపారు. తమ పోలీసుల



విచారణలో నిందితుడు కుదవపెట్టిన నాలుగు కార్ల ను స్వాధీనం చేసుకొని, అతన్ని రిమాండ్ కు పంపినట్లు తెలిపారు. నిందితుడు ప్రణయ్ భాస్కర్ కారు డ్రైవర్ గా పని చేస్తున్న క్రమంలో వచ్చిన డబ్బులు అతని జల్సాలకు, చెడు అలవాట్లకు సరిపోక తప్పుడు పద్ధతిని ఎంచుకున్నట్లు ఏసిపి తెలిపారు. ప్రణయ్ భాస్కర్ తో పాటు జూపాక పుష్పలత, వనం శ్రీనివాస్ ముగ్గురు కలిసి వాహనాలను కుదువ పెట్టడం మొదలుపెట్టినట్లు చెప్పారు. తమకు కార్లు ఇస్తే కిరాయికి నడిపించి ప్రతినిలా డబ్బులు ఇస్తానని నమ్మించి నాలుగు కార్లు పలువురి వద్ద నుంచి తీసుకున్నారు. ఆ కార్లను ఇతరుల వద్ద కుదువ పెట్టి వచ్చిన డబ్బుతో జల్సాలు చేస్తూ, సదరు కార్ల ఓనర్లు కిరాయి డబ్బులు అడిగితే సరైన రీతుల స్పందించకుండా వారిపైనే దురుసుగా ప్రవర్తించినట్లు తమ విచారణలో వెల్లడైనట్లు చెప్పారు. దాదాపు రూ.10 లక్షల వరకు కార్లు కుదువ పెట్టి డబ్బులు తీసుకున్నట్లు చెప్పారు. చట్ట పరిధిలో వాహనాలు తనఖా పెట్టుకోవాలని, ఆ సమయంలో వారి పూర్తి వివరాలు తెలుసుకువాలి సరయగు పత్రాలు ఉండేలా చూసుకోవాలని, లేకుంటే కొంతమంది తప్పుడు పద్ధతిలో ఇతరుల వాహనాలను కుదువపెట్టే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ కేసులో ప్రణయ్ భాస్కర్ ను అరెస్టు చేసి రిమాండ్ కు పంపగా మిగతా ఇద్దరిపై ఇంకా విచారణ కొనసాగుతుందని ఏసిపి చెప్పారు. ఈ మీడియా సమావేశంలో గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఏ.ఇంద్రసేనారెడ్డి ఉన్నారు.




# తెలంగాణ పాటల్లో గద్దర్ సజీవుడు

## - తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్పర్సన్ డాక్టర్ వెన్నెల

**సూర్య, హుజురాబాద్**
తెలంగాణ ఉద్యమానికి, తెలంగాణ పాట, యాస, భాషకు గద్దర్ కు విడదీయరాని అనుబంధ ఉందని, ఇప్పటికీ తెలంగాణలో వినిపించే పాటల్లో ఆయన సజీవుడే అని తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్పర్సన్ డాక్టర్ వెన్నెల అన్నారు. శుక్రవారం రాత్రి హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్ లో గద్దర్ ద్వితీయ వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... తెలంగాణ ఉద్యమానికి ఆయన తన పాటల ద్వారా మాటల ద్వారా ఊపిరి పోశాడని, సమాజంలో అట్టడుగు వర్గాల ప్రయోజనాల కోసం పౌర హక్కుల కోసం ఆయన తన పాటల ద్వారా గజ్జ కట్టి ప్రజలను చైతన్యవంతులు చేయడమే కాకుండా ప్రజా హక్కుల పరిరక్షణ కోసం ప్రజలను కార్యోల్మకుల్ని చేశాడని అన్నారు. తెలంగాణ చరిత్రలో గద్దర్ కు ప్రత్యేకమైన పేజీ ఉంటుందని ఆయన మన మధ్య లేకపోయినా ఆయన పాట ఆటతో చైతన్యవంతులైన ఆయన శిష్యుల ద్వారా ఇప్పటికీ సజీవమేనని అన్నారు. సీనియర్ జర్నలిస్టు ఆవునురి సమ్మయ్య మాట్లాడుతూ... గద్దర్ గజ్జ కట్టి ఆడిందంటే ఆనాటి యువకులు చైతన్యవంతులయ్యే వారిని, పౌర హక్కుల పరిరక్షణ కోసం ఆయన తన పాట ద్వారా ప్రజలను ప్రభుత్వాన్ని మేల్కొల్పారని అన్నారు. ప్రభుత్వ హింసను ఆయన తన పాటల ద్వారా సామాన్య జనానికి కూడా అర్థమయ్యే రీతిలో వివరించేవాడని అన్నారు. కవి ఎండి హుస్సేన్ మాట్లాడుతూ... గద్దర్ మరణించాడని ఎవరు అనుకోవడంలేదని ఇప్పటికీ ఆయన జనం గుండెలో నివసిస్తున్నాడని అన్నారు ఆయన పాట తెలంగాణ ఉద్యమం కు ప్రాణమని, ఆయన తన కోసం కాకుండా ప్రజల కోసం ప్రజల బాగు కోసం తాడిత పీడిత ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేశాడని అన్నారు. న్యాయవాది ముక్కెర రాజు మాట్లాడుతూ... ప్రజలను చైతన్యవంతులు చేయడంలో గద్దర్ పాట ఎంతో ప్రముఖమైనదని అన్నారు. సమావేశంలో భారత నాస్తిక సమాజం అధ్యక్షుడు జీడి సారయ్య కవి డాక్టర్ తిరుపతయ్య ఎస్సీ కార్పొరేషన్ మాజీ అధ్యక్షుడు బండ శ్రీనివాస్ ,యాదవ రెడ్డి, దయ కాయిత రాములు కళాకారులు శనిగరం బాబ్జి, వడ్లకొండ అనిల్ , ఆవు నూరి సుధాకర్ ఆవునురి కోమల, రహీం పలువురు ప్రజా సంఘాల నాయకులు విద్యా అభిమానులు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు

# అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిపై కేసు నమోదు

## - జెసిబి, రెండు లారీలను సీజ్ చేసిన మంథని పోలీసులు

**సూర్య మంథని**



అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న ఎనిమిది మందిపై కేసు నమోదు చేసి జెసిబి, రెండు లారీలను సీజ్ చేసినట్లు మంథని ఎస్ఐ డి.రమేష్ ఒకప్రకటనలో తెలిపారు. మంథని మండలం, కన్నాల గ్రామ శివారు లోని మల్లయ్య ఇటుక బట్టి లో గోదావరి నది నుండి ట్రాక్టర్ల ద్వారా ఇసుకను ఎలాంటి అనుమతి లేకుండా దొంగతనంగా తరలించి, నిల్వ ఉంచిన ఇసుకను గురువారం రాత్రి జెసిబి సహాయంతో అక్రమంగా రెండు టిప్పర్ లలో జగిత్యాలకు తరలిస్తున్న వాసం సతీష్, ముప్కి రాజ్ కుమార్, ఎర్రం సంతోష్, తనుగుల మహేష్, తన్నీరు మల్లికార్జున్, పోట్ల రాజశేఖర్, పోయిల భాస్కర్, పిక్కల మల్లయ్య ఇటుక బట్టి యజమాని పై కేసు నమోదుచేసి, ఇసుక డంపును సీజ్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.అదేవిధంగా మంథని మండలంలోని ప్రజలు ఎవరైనా అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను నిలువ చేసిన, తరలించిన వారిపైన చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని మంథని ఎస్ఐ హెచ్చరించారు.

# మృత్తుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య మల్యాల**



మండల కేంద్రానికి చెందిన ముకుంద ఆది రెడ్డి పోతుగంటి భీమయ్య కాల్ కంటి బుచ్చవ్వ ఇటీవల వివిధ అనారోగ్యం కారణాలతో మృతి చెందారు విషయం తెలుసుకున్న చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం శుక్రవారం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు అలాగే ముత్యంపేట గ్రామానికి చెందిన భూస అంజయ్య ఇటీవల దుబాయిలో గుండెపోటుతో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 10 వేల ఆర్థిక సాయం అందజేశారు. వారి వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మల్లేశ్వరి, దారం ఆది రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి, ముధం మల్లేశం, పొన్నం శ్రీనివాస్, అల్లూరి రాజేశ్వర్ రెడ్డి భోగరాజ లింగం, మ్యాక లక్ష్మణ్ ,సంత ప్రకాష్ రెడ్డి, పూడూరి గంగ స్వామి, నాగులపేట సంజీవ్, మర్రి రాజేష్, తాటిపల్లి శ్రీనివాస్ , ఎండి ఇమామ్, నక్క అనిల్, పొన్నం నాగరాజు గౌడ్, బట్టు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కోతకు ఆయిల్ పామ్ పంట

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం కంచర్ల గ్రామంలోని నర్సింగం అనే రైతు 4.20 ఎకరాల్లో వేసిన ఆయిల్ పామ్ తోట మొదటిసారిగా కోతకు రావడం ఏఎంసీ చైర్మన్ రాములు నాయక్ అన్నారు. ఏఎంసీ చైర్మన్, ఆయిల్ పామ్ క్లస్టర్ అధికారి పవన్ కలిసి ఈ పంట కోతను ప్రారంభించారు. వారు మాట్లాడుతూ.. సిరిసిల్ల నియోజకవర్గంలో మొదటిసారిగా ఆయిల్ పామ్ పండించి విజయం సాధించిన నర్సింహను అభినందించారు. ఏఎంసీ డైరెక్టర్లు, ఏఈఓ ఫాజిల్, దినకర్ ,హరీష్, గ్రామస్తులు దితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ బస్ స్టేషన్లో రద్దీని పరిశీలించిన జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

**సూర్య కరీంనగర్**



రాఖీ పౌర్ణమి సందర్భంగా డా. బి.ఆర్. అంబేద్కర్ బస్ స్టేషన్లో ప్రయాణీకుల రద్దీని కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పగిడిమర్రి సోలమన్ పరిశీలించారు. వివిధ ప్లాట్‌ఫారాలను సందర్శించి బస్సు డ్రైవర్లతో మాట్లాడిన ఆయన, ప్రయాణీకులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని సూచించారు. తరువాత బస్ స్టేషన్‌లోని ఆర్టీసీ లాజిస్టిక్స్ విభాగాన్ని సందర్శించి, సిబ్బందితో సేవల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్శనలో ట్రాఫిక్ సూపర్వైజర్ రామకృష్ణ, కంట్రోలర్ రాజయ్య, సెక్యూరిటీ సిబ్బంది రామచంద్రం, లక్ష్మిరాజం పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్లో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో శుక్రవారం ముందస్తు రక్షబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై వేముల లక్ష్మణ్ మాట్లాడుతూ..అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్లు ఆత్మీయతకు ప్రతీక రాఖీ పండుగ, తమకు రక్షణగా ఉండాల న్నారు. అంతకుముందు రాఖీ శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా పట్టివేత

**సూర్య వీణవంక**
అనుమతి లేకుండా కొండపాక మానేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి పట్టుకు న్నారు. ట్రాక్టర్లను స్టేషన్‌కు తరలించి యజమానులు నాగుల రాజు ఆవాల గిరిబాబు పై కేసులు నమోదు చేశారు. అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

# 108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ చేసిన ప్రోగ్రాం మేనేజర్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి పట్టణంలోని108 అంబులెన్స్ వాహనాన్ని శుక్రవారం ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్ ఆకస్మిక తనిఖీ చేశారు. అత్యవసర సమయంలో వినియో గించే పరికరాల పనితీరును, సంబంధించిన రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు, సలహాలు చేశారు. అనంతరం గర్భిణీలు,రోడ్డు యాక్సిడెంట్లు, పాము కాటు వంటి అత్యవసర పరిస్థితుల్లోనూ 108 అంబులెన్సును మండల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. తనిఖీ సమయంలో పెద్దపల్లి జిల్లా కోఆర్డినేటర్ కుమారస్వామి సిబ్బంది ఈఎంటీ షానగంటి నరేష్, దేవేందర్ రామినేని రవి సటుకూరి రాజకుమార్ పూరెల్ల అఖిల్ తదితరులు ఉన్నారు.

# మల్టీపర్పసు వర్కర్ విధానం రద్దు చేయాలి

## - పంచాయతీ సిబ్బందికి ఉద్యోగభద్రత కల్పించాలి
## - గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎరవెల్లి ముత్యంరావు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దుచేసి గ్రామపంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి ముత్యంరావు డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) కాల్వ శ్రీరాంపూర్ మండల అధ్యక్షులు అంబాల లక్ష్మన్ అధ్యక్షతన మండల జనరల్ బాడీ సమావేశం పెద్దమ్మ గుడి వద్ద నిర్వహించారు.ముందుగా క్యూబా దేశానికి సంఘీభావ కరపత్రాలు పంపిణీ చేసి నిధి వసూలు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎరవెల్లి ముత్యంరావు ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సీపెల్లి రవీందర్లు హాజరై మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రతినిత్యం గ్రామాలలో పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, విద్యుత్తు నిర్వహణ, ట్రాక్టర్ నిర్వహణ, డంపింగ్ యార్డ్ నిర్వహణ ప్రభుత్వ పథకాలలో సహకారం అనేక కార్యక్రమాలలో పాల్గొంటున్న మరియు డెంగ్యూ మలేరియా కరోనా వంటి విపత్కర పరిస్థితులలో కూడా ప్రజల ప్రాణాలను కాపాడుతూ తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పారిశుద్ధ్య నిర్వహణ చేస్తున్న పంచాయతీ కార్మికుల పట్ల ఈ రాష్ట్ర ప్రభుత్వం "మల్టీ పర్పస్ వర్కర్ విధానం" పేరుతో చాలా ఇబ్బందులు పెడుతుందన్నారు. రాష్ట్రంలో అనేక జిల్లాలో ట్రాక్టర్ మరణాలు విద్యుత్ స్తంభాల పనుల నిర్వహణలో నైపుణ్యం లేని పనులు చేయడం వల్ల అనేక కార్మికులు చనిపోయారని, అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివారము,పండుగ సెలవులు ఉద్యోగ భద్రత పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు ఈ మల్టీ పర్పస్ వర్కర్ విధానం పూర్తిగా రద్దు చేయాలని ప్రభుత్వానికి అనేకమార్లు చెప్పిన పెడచెవిన పెడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం వైఖర్యాల నిరసిస్తూ రాబోయే కాలంలో పోరాటాలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. జిల్లాలో ఆన్లైన్లో పేర్లు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.తక్షణమే ప్రస్తుతం కొనసా గుతున్న సిబ్బందిని ఆన్లైన్లో పేరు నమోదు చేయాలని,పాత కేటగిరీలను పునరు ద్ధరించాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక హోదా కల్పించాలని అర్హులైన పంచాయతీ సిబ్బందికి ప్రమోషన్ కల్పించాలని పారిశుద్ధ్య కార్మికులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అవ కాశం కల్పించాలని ట్రాక్టర్ నిర్వహణ చేస్తున్న పంచాయతీ సిబ్బందికి గ్రామపంచాయతీ ద్వారానే డ్రైవింగ్ లైసెన్సులు ఇప్పించాలన్నారు. ప్రమా దంలో మరణించిన కార్మికులకు ప్రస్తుత ఇస్తున్న పదివేల రూపాయలు 30 వేల రూపాయలకు పెంచాలని సంవత్సరానికి మూడు జతుల యూని ఫాంలు సరిపడా చెప్పులు సబ్బులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కార్మికులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని పీఎఫ్ ఈఎస్ఐ ఇన్సూ రెన్స్ సౌకర్యాలు అమలు చేయాలన్నారు, ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటమే సరైన మార్గమని అందుకు జిల్లాలోని కార్మిక వర్గం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో లో యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సీపెల్లి రవీందర్,మండల అధ్యక్షులు అంబాల లక్ష్మన్, గోపగోని శ్రీనివాస్ స్వామి రవి అంజయ్య సమ్మయ్య మదనయ్య లతా లక్ష్మీనరసు తదితరులు పాల్గొన్నారు.

## గంభీరావుపేటలో బీసీ హాస్టల్ వెంటనే ప్రారంభించాలి

**- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గుండెల్లి కళ్యాణ్ కుమార్**

**సూర్య గంభీరావుపేట**





రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో బీసీ హాస్టల్ను వెంటనే ప్రారంభించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గుండెల్లి కళ్యాణ్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని పాత బీసీ హాస్టల్ భవనం ముందు ఎస్ఎఫ్ఐ నాయకులతో కలిసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ, ఆధునిక అంగులతో తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటి కేజీ టు పీజీ క్యాంపస్ నిర్మించి, విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించకపోవడం వలన దూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మండిపడ్డారు. పాత బీసీ హాస్టల్ భవన సమస్యను ఎన్నిసార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన స్పందించడం లేదన్నారు. వారం రోజుల క్రితం జిల్లాకలెక్టర్ హాస్టల్ భవనాన్ని సందర్శించారని, ఇంతవరకు ఎలాంటి స్పందన లేదని అన్నారు. కేజీ టు పీజీ పేరు పెట్టి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, వెంటనే బాలుర బాలికల హాస్టళ్ళన్ ప్రారంభించాలని లేని యెడల విద్యార్థులచే పెద్ద ఎత్తున మండల కేంద్రంతో పాటు జిల్లా కేంద్రం వరకు ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఇన్చార్జి వి అరుణ్, నాయకులు సిద్ధు, యశ్వంత్, మణిశాంత్, అభిషేక్, మణికంఠ తదితరులు ఉన్నారు.

## ప్రజల కోసం పని చేసే వారికి గుర్తింపు

**- మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు.**

**సూర్య - పెద్దపల్లి ప్రతినిధి**



ప్రజల హక్కుల పరిరక్షణ, సమస్యలపై పోరాడి వారి కోసం పని చేసే వారికి గుర్తింపు లభిస్తుందని మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు అన్నారు. హైదారాబాద్ లోని ఆయన నివాసంలో పెద్దపల్లి పట్టణానికి చెందిన మాదిగ శక్తి వ్యవస్థపాక అధ్యక్షులు బొంకూరి సురేందర్ సన్ని జన్మదిన వేడుకలు మాజీ మంత్రి సమక్షంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు సురేందర్ సన్నిని ఆశీర్వదిస్తూ ఘనంగా సన్మానించారు. జాతికి సేవచేస్తూ జాతి గర్వించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల సీనియర్ నాయకులు ముంజగళ్ల విజయ్ కుమార్, అంబేద్కర్ జయంతోత్సవాల చైర్మన్ ఇటుక రాజు, మహా ఎమ్మార్పిస్ అధ్యక్షులు నర్సింగ రావు, మాదిగ శక్తి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిసపాటి రజని, భీమ్ ఆర్మీ మాజీ రాష్ట్ర అధ్యక్షులు బుల్లెట్ సుజిత్ రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాలలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు...

**సూర్య - పెద్దపల్లి ప్రతినిధి**



గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాలలో ఘనంగా ముందస్తు రాఖీ పౌర్ణమి, వరలక్ష్మి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయినిలు ఉపాధ్యాయులకు, కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ రవీందర్లకు సోదరా భావంతో రాఖీని కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా వరలక్ష్మి వ్రతం సందర్భంగా ఉపాధ్యాయురాలు పసుపు,కుంకుమ వాయనాలతో శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు శారదా మాట్లాడుతూ రక్షాబంధన్ అనేది ఒక రక్షణ బంధమని ఇది ఒక అన్నా చెల్లి, అక్క తమ్ముడి మధ్య జరిగే పవిత్ర బంధానికి ప్రతీకగా జరుపుకునే పండుగ అని, ప్రతి ఒక్కరు సోదర భావంతో ఉండాలని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాల్లు శారద, ఆమని, రవళి, శ్రీవిద్య, సరస్వతి, లీన, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## తాహసిల్దార్ కార్యాలయంలో ముందస్తు రాఖీ వేడుకలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐ నిహారిక తహసిల్దార్ పుల్లూరి జగదీశ్వర్ రావు, నాయబ్ తహసిల్దార్ గర్రెపల్లి శంకర్, సిబ్బందికి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఆరిఫ్, సీనియర్ అసిస్టెంట్ అజీమ్, జూనియర్ అసిస్టెంట్లు అనిల్, రాజు, అన్వర్, శైలజ, రికార్డ్ అసిస్టెంట్లు శీను, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాంసాగర్ కాలువలో పూడికతీతతో పాటు జంగిల్ క్లియరెన్స్

**సూర్య సెంటినరీ కాలనీ**



శ్రీరాంసాగర్ ఆర్ఎస్ బి ఆఫ్ డి/83 కాలువలో పూడికతీత పనులు కొనసాగుతున్నాయి. గుండారం రిజర్వాయర్ నుండి బేగంపేట పెద్ద చెరువు మధ్య ఈ పనులు జరుగుతున్నాయి. సుమారు 10 కిలోమీటర్ల దూరంతో ఉన్న ఈ కాలువ 7.5 మీటర్ల అడ్డంతో ఉంది. దీనిలో భారీగా పేర్కొనిపోయిన సిల్ట్ తీయడానికి రెండు వైపుల పెరిగిన తుమ్మలు, జంగిల్ క్లియరెన్స్కు ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాలతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష రూ.35.59 లక్షల నిధులను కేటాయించారు. దీంతో శ్రీరాంసాగర్ ఈఈ బలరామయ్య, డిఈ కొవ్వూరి రాజేందర్ ఆధ్వర్యంలో ఈ పనులు కొనసాగుతున్నాయి.

## గెస్ట్ హౌస్కు టెండర్లు...

**- 152 మంది పోటీ**

**సూర్య సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ రామగిరి గెస్ట్ హౌస్కు టెండర్లు పిలిచింది. 2 సంవత్సరాల కాలానికి గాను ఆర్జీ-3 యాజమాన్యం ఈ టెండర్లు పిలిచారు. ఈ నెల 6వ తేదీ ఆఖరి తేదీ గా నిర్ణయించారు. దీనికి గాను 152 మంది కాంట్రాక్టర్లు టెండర్లు వేశారు. రూ.95,370/- ఈఎండితో పాటు, తిరిగి రాని ఫీజు రూ.3376/-చెల్లించి కాంట్రాక్టర్లు టెండర్ లలో పాల్గొన్నారు. దీంతో తెలంగాణ ప్రభుత్వంకు రూ.5,13,152/- ఆదాయం లభించింది. త్వరలో టెండర్ ను లక్కీ డ్రా ద్వారా నిర్ణయిస్తారు. అదృష్టం ఎవరిని వరిస్తుందో వేచి చూడవల్సింది.

## ఓసీపీ-2 టెండర్ లలో పాల్గొన్న 11 మంది కాంట్రాక్టర్లు

**సూర్య సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ఓబీ టెండర్లలో 11 మంది కాంట్రాక్టర్లు పాల్గొన్నారు. రూ.465.63 కోట్లతో 673 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ తీయడానికి టెండర్లు పిలిచారు. గత నెల 29వ తేదీ టెండర్ చివరి తేదీ కాగా 11 మంది కాంట్రాక్టర్లు టెండర్ లలో పాల్గొన్నారు. త్వరలో రివర్సన్ యాక్షన్ ఉంటుంది. దీంతో టెండర్ ఎవరికి ఫైనల్ అవుతుందో తెలుస్తుంది.

## సీసీ కెమెరాల నిర్వహణకు ట్రాక్టర్ యజమానుల విరాళాలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలం మీర్జంపేట్ గ్రామ ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో ట్రాక్టర్ యజమానులు గ్రామంలో సీసీ కెమెరాల నిర్వహణ కోసం తమ వంతుగా ఒక్కొక్క ట్రాక్టర్ యజమాని ఒక వెయ్యి చొప్పున రూ 40 వేల రూపాయలు జమ చేయడం జరిగిందని గ్రామ మాజీ ఎంపిటిసి పోశాల సదానందం తెలిపారు. కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై వెంకటేష్ సూచన మేరకు గ్రామంలో నేరాలను అరికట్టడం కోసం గ్రామ రక్షణలో భాగంగా ట్రాక్టర్ యజమానులు ఒక బాధ్యతగా సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం కృషి చేయడం జరుగుతుందని పోశాల సదానందం తెలిపారు. ఈ సందర్భంగా మానవతా దృక్పథంతో సహకరించిన ట్రాక్టర్ యజమానులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సిఎంఆర్ఎఫ్ సహాయం అందించిన ఎమ్మెల్యే

**సూర్య వీణవంక**



ఘన్ముక్ల గ్రామానికి చెందిన ములుపోజు శంకరాచారి అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కుటుంబ సభ్యులు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని సంప్రదించగా, ఆయన వెంటనే స్పందించి ?2,00,000 విలువైన సిఎంఆర్ఎఫ్ ఎల్వోసి చెక్కును మాజీ ఎంపిటిసి నాగిడి సంజీవరెడ్డి ద్వారా అందజేశారు. ఈ సహాయానికి శంకరాచారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

### సన్‌షైన్ పాఠశాలలో

# ఘనంగా ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లిలో గల సన్‌షైన్ లెర్నింగ్ పాఠశాలలో రాఖీ పౌర్ణమి వేడుకలు ఎంతో ఉత్సాహభరితంగా, హర్షోల్లాసంగా ఘనంగా నిర్వహించారు. భారతీయ సంస్కృతిలో ప్రత్యేక స్థానం కలిగిన అన్నా – చెల్లెలు మధ్య బంధాన్ని ప్రతిబింబించే ఈ పర్వదినాన్ని, పాఠశాల యాజమాన్యం అందమైన భావోద్వేగంతో విద్యార్థులకు సజీవంగా అనుభవింపజేసింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ నసీర్ రాఖీ పండుగకు ఉన్న ప్రాముఖ్యతను వివరించారు. "రాఖీ కేవలం ఒక నూలు కాదు... అది ప్రేమ, భద్రత, గౌరవం, బాధ్యతలకు సంకేతం. ప్రతి సోదరుడు తన అక్క, చెల్లెలిని రక్షించే బాధ్యతను గుర్తుంచుకోవాలి. అలాగే ప్రతి అక్క,చెల్లెలు తన అన్నకు ప్రేమను, విశ్వాసాన్ని కలిగించే బంధాన్ని నిలుపుకోవాలి," అని పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ,



ఇటువంటి పర్వదినాలు పిల్లల్లో భావోద్వేగాలను, సంస్కారాలను పెంపొందిస్తాయని తెలియజేశారు. పాఠశాల విద్యార్థులు అందరూ సంప్రదాయ వస్త్రధారణలో హాజరై, ఒక్కరికి ఒక్కరు రాఖీలు కట్టి పరస్పరంగా తమ అనుబంధాన్ని వ్యక్తపరిచారు. రాఖీ తయారీ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, పాటలు, చిన్నచిన్న నాటికలు జరగడం ద్వారా విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఉపాధ్యాయులు పిల్లలకు రాఖీ తయారీ, రాఖీ యొక్క చరిత్ర, పండుగ వెనక ఉన్న పరంపరలు, నైతిక విలువల గురించి వివరంగా తెలియజేశారు. ప్రతి విద్యార్థి రాఖీ వేడుకలలో భాగస్వామిగా ఉండటమే కాకుండా, తమ అన్నా–చెల్లెమ్మల మధ్య ప్రేమాభిమానాలను వ్యక్తపరిచే అవకాశాన్ని ఈ ఉత్సవం కల్పించింది. ఈ కార్యక్రమం లో రాఖీ పర్వదినం విద్యార్థుల హృదయాలలో శాశ్వత జ్ఞాపకంగా నిలిచిపోయేలా చేసారు.సన్‌షైన్ లెర్నింగ్ స్కూల్ పాఠశాల విద్యార్థులలో నైతిక విలువలు, భారతీయ సంప్రదాయాలపై అవగాహన కల్పిస్తూ, భవిష్యత్తు పౌరులను చక్కగా తీర్చిదిద్దడంలో ముందుంటోంది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం నిహారిక, నరేష్, మమత, అంజుం, శ్రీ లక్షిత, సుప్రియా, జోష్ణ, జెస్సి, శ్రీజ, సుమలత, లత, విద్యార్థులు పాల్గొన్నారు.



# మంథనిలో ఘనంగా వరలక్ష్మీ వ్రత పూజలు

### - శ్రావణ మాసలో అత్యంత పవిత్రమైన రోజు వరలక్ష్మి శుక్రవారం
### - అందంగా అలంకరించిన అమ్మవారి దేవాలయం

**సూర్య మంథని**

శ్రావణ మాసంలో అత్యంత పవిత్రమైన రోజు శ్రావణ శుక్రవారం. మంథని పట్టణంలో ఎంతో మహిమాన్వితం కలిగిన శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో ఉదయం 3 గంటలకు అమ్మవారి మూల విగ్రహానికి ఫల,పంచామృతాలతో అభిషేకం చేయించే కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. అలాగే శ్రీ చక్రమునకు ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. సహస్రనామ త్రిషది నామ,ఖడ్గనామ, కుంకుమార్చన అనంతరం హారతి కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం 9:30 గంటలకు మహిళలచే సామూహిక కుంకుమా



ర్చన అలాగే సాయంత్రం 5 గంటలకు సామూహిక లలిత సహస్రనామ పారాయణము, రాత్రి 9 గంటలకు భజన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. అనంతరం తొమ్మిది గంటలకు పూజా కార్యక్రమం నిర్వహించి తలయింపు సేవతో వరలక్ష్మి శుక్రవారం కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు ఆలయ అర్చకులు మారుపాక ప్రశాంత్ తెలిపారు. అమ్మవారి దయ ఉంటే అన్నీ ఉన్నట్లే అని ఆయన తెలిపారు. అనాదిగా ఎంతో విశిష్టత కలిగిన అమ్మవారిని దర్శించుకోవడానికి ఉదయం 5 గంటల నుండి భక్తుల సందడి మొదలవుతుంది. వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకోవడానికి రావడంతో ఆలయంలో పండుగ వాతావరణ నెలకొంది. శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయం ముందు ఉన్న పోచమ్మ తల్లి ఆలయం కూడా భక్తులతో కిటకిటలాడింది. అందుకు తగిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు.

## రైతులు పునరుత్పాదక వ్యవసాయంపై అవగాహన కలిగి ఉండాలి

**సూర్య మంథనిరూరల్**



మంథని మండలంలోని ఆరేంద గ్రామంలో పునరుత్పాదక వ్యవసాయం (ఆర్ఏ) ప్రాజెక్టు ఆధ్వర్యంలో రైతులకు పత్తి యాజమాన్యం పథకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫీల్డ్ ఫెసిలేటర్ రాజశేఖర్ మాట్లాడుతూ, పునరుత్పాదక వ్యవసాయం వల్ల రైతులు ఆరోగ్యంతో పాటుగా పర్యావరణం మెరుగవుతుందని, రైతులకు లాభాలు ఎన్నో చేకూరుతాయని, రైతులు రసాయన ఎరువులు వాడేటప్పుడు ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి, అంతర పంటలు వేసుకోవడం వల్ల కలుగు ప్రయోజనాల గురించి మరియు రసాయన మందులకు బదులుగా వేప నూనె, వావిలాకు కషాయాలు పిచికారి చేసుకోవాలని, 45 రోజుల వరకు ఎటువంటి పురుగు మందులు పిచికారి చేసుకోకూడదని, పురుగు మందులు పిచికారి చేసేటప్పుడు పి పి ఈ ధరించాలని, ఒకే గ్రూప్ కు చెందిన పురుగుమందులు మళ్లీమళ్లీ పిచికారి చేయకూడదని మరియు అత్యంత విషపూరితమైన పురుగుమందులను వాడకూడదని రైతులకు చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఫెసిలెటర్లు రాజశేఖర్, మధుకర్ మరియు పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

## న్యూఢిల్లీలో ఓబిసి సదస్సులో సింగరేణి బీసీ నాయకులు

**- బిసిల సమస్యలపై వినతిపత్రం అందజేత**

**సూర్య, సెంటినరీ కాలనీ**




న్యూఢిల్లీలో నిర్వహించిన ఓబిసి సదస్సులో శుక్రవారం సింగరేణి బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు. ఆల్ ఇండియా ఓబిసి ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఓబీసీ రిజర్వేషన్–డే సెమినార్ న్యూఢిల్లీ లోనీ కాన్స్టిట్యూషన్ క్లబ్ యందు అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎం.పీ, రాష్ట్రీయ లోక్ మోర్చా నేషనల్ ప్రెసిడెంట్ ఉపేంద్ర కుశ్వాహ, ఎంపీ, ఓబీసీ పార్లమెంటరీ కమిటీ చైర్ పర్సన్ గణేష్ సింగ్,ఎంపీ, బీజేపీ ఓబీసీ మోర్చా నేషనల్ ప్రెసిడెంట్ డా.కె.లక్ష్మణ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్త జన గణనలో కుల గణన కూడా అతి త్వరలో చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తుందని, ఆలాగే ఓబిసి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ అమలు పరచాలని, దీనికి మేము అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సింగరేణి బిసి సంఘం నాయకులు ముఖ్యఅతిథిలకు వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం సింగరేణి సంస్థ నుండి సింగరేణి బీసీ ఎంప్లాయిస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దీటి చంద్రమౌళి, సెంట్రల్ కమిటీ సభ్యులు కోలా శ్రీనివాస్, పెంచాల తిరుపతి, నాగెల్లి సాంబయ్య, దేవ శ్రీనివాస్, నూనె శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో నూతన రేట్ల పట్టిక అమల్లోకి

**- షాపులు బంద్ చేసిన నాయి బ్రాహ్మణులు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



నాయిబ్రాహ్మణుల జీవనోపాధి రక్షణను దృష్టిలో ఉంచుకొని కమాన్పూర్ మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ఉన్న మంగళ షాపులన్నీ శుక్రవారం బంద్ చేశారు. తిరిగి రేపటి నుంచి నూతన రేట్ల పట్టికను అమల్లోకి తీసుకురానున్నట్లు మండల సేవా సంఘం అధ్యక్షుడు మంథని రఘు తెలిపారు. తరాలు మారినా కూడా కనీస జీవనోపాధి లేని పరిస్థితుల్లో ఉన్న నాయి బ్రాహ్మణుల బాధలను దృష్టిలో ఉంచుకుని ఈ రేట్ల పెంపు నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. పెరిగిన ధరలు, సామాన్య ఖర్చులతో జీవితాన్ని గడపడం కష్టంగా మారిందని, అందువల్ల ప్రజలు ఈ రేట్లను అర్థవంతంగా స్వీకరించాలని కోరారు. ఈ సందర్భంగా కొత్తగా రూపొందించిన రేట్ల పట్టికను మండల అధ్యక్షుడు మంథని రఘు, గ్రామ శాఖ అధ్యక్షుడు గుంజపడుగు రవికుమార్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గుంజపడుగు సంతోష్, మంతిని చంద్రమౌళి, నరేష్, సమ్మెట శేఖర్, గుంజపడుగు సది, చిన్న సది, పెద్ద సది, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన రైతు

**- అభినందించిన తహసిల్దార్ జగదీశ్వర్ రావు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలో భూభారతి కార్యక్రమంలో భాగంగా తప్పుగా నమోదైన పేరు మార్పు కోసం రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకున్న రైతు పత్రాలను పరిశీలించి పరిష్కరించడం పై ఆ రైతు నేరుగా తహసిల్దార్ కార్యాలయంలో అధికారులకు రెవెన్యూ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపిన సంఘటన కాల్వ శ్రీరాంపూర్ తాహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే కాల్వ శ్రీరాంపూర్ మండలం వెన్నంపల్లి గ్రామానికి చెందిన గోస్కుల సాయికుమార్ తమ పట్టాదారు పాసుపుస్తకం లో గోస్కుల రాయమల్లుగా పేరు తప్పుగా నమోదైనది. కాగా గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పేరు మార్పు కోసం దరఖాస్తు చేసుకున్నాడు. దరఖాస్తుదారుని ధ్రువపత్రాలు పరిశీలించిన అధికారులు తప్పుగా నమోదైన పేరును సవరించి దరఖాస్తుదారునికి తెలియపరచడంతో అతడు స్వయంగా తాహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ పుల్లూరి జగదీశ్వర్ రావు, నాయబ్ తహసిల్దార్ గర్రెపల్లి శంకర్, ఆర్ ఐ ఆరిఫ్, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నేటి రోజుల్లో రైతుల సమస్యల పరిష్కారంలో నిత్యం నిరంతరంగా పనిచేస్తున్నప్పటికీ రెవెన్యూ అధికారులకు ఎక్కడో ఒకచోట ఇబ్బందులు తప్పడం లేదు. ఇటువంటి రోజుల్లో రైతు సమస్య పరిష్కరించడంతో నేరుగా కార్యాలయానికి వచ్చి కృతజ్ఞతలు తెలపడం ఎంతో అభినందనీయమన్నారు. దీంతో రైతుల సమస్యలు సకాలంలో వెంటవెంటనే పరిష్కరించడానికి మరింత కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా రైతు సాయి కుమార్‌ను తాహసిల్దార్ పుల్లూరి జగదీశ్వరరావు అభినందించారు.

## పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



పరిసరాల పరిశుభ్రతపై ప్రజలు దృష్టి సారించాలని మండల పంచాయతీ అధికారి ఆరిఫ్ అన్నారు. శుక్రవారం మండలంలోని పందిళ్ళ, లక్ష్మీపూర్ గ్రామాలను ఆయన సందర్శించి, హెల్త్ సిబ్బందితో డ్రై డే కార్యక్రమంలో పాల్గొని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని ముందస్తు జాగ్రత్తల గురించి మరియు ఇంటి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. ఆరోగ్య జాగ్రత్త ల గురించి ప్రజలకు అవగాహన కల్పించి నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో ఆయిల్ బాల్స్ వేపించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులకు గ్రామపంచాయతీ సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు మహేందర్, ప్రసాద్, ఏ ఏన్ ఎం వాసవి, అంగన్వాడి టీచర్ వసంత, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టసభల్లో కూడా కల్పించాలి

## - కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోటికార్ కిషన్ జి



**సూర్య మంథని**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల ్లోనే కాకుండా చట్టసభల్లో కూడా కల్పించాలని మంథని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోటికార్ కిషన్ జి డిమాండ్ చేశారు. తెలంగాణ శాసనసభలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఏకగ్రీవ తీర్మానం ఆమోదించి కేంద్రానికి పంపిస్తే ఇప్పటికీ కేంద్రం ఉలుకు పలుకు లేకుండా ఉండడం సోచనీయమని ఆయన అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం తెలంగాణ ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీచేసి గవర్నర్, రాష్ట్రపతికి పంపించిన దీనిపై స్పందించకపోవడం దుర దృష్టకరమన్నారు. అందువల్లే తెలంగాణకు చెందిన ప్రజాప్రతినిధ ులు, బీసీ నాయకులు ఢిల్లీలో ధర్నా చేసిన కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం, రాష్ట్ర పతి అపాయింట్మెంట్ ఇవ్వకపోవడం యావత్తు తెలంగాణ సమాజాన్ని అవమానించినట్టుగానే భావించాలన్నారు. శాసనసభ ఏకగ్రీవ తీర్మానంలో పాలుపంచుకున్న బిఆర్ఎస్,బిజెపిలు ఢిల్లీలో చేసిన ధర్నాకురాకపోగా అవహేళనగామాట్లాడడం వారి చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. 42 శాతం రిజర్వేషన్లు విద్యా ఉద్యోగ ఉపాధి రాజకీయ రంగంలో కల్పించడంలో టిఆర్ఎస్ కు చిత్తశుద్ధి లేదన్నారు. మంథని నియోజకవర్గంలో బీసీ నినాదం ఎత్తుకున్న బిఆర్ఎస్ నాయకులు మీ వైఖరి స్పష్టం చేయాలన్నారు. మీ నాయకత్వం మీద ఒత్తిడి తెచ్చి ఢిల్లీ లో పోరాటానికి సిద్ధం కావాలన్నారు. బిజెపి ముస్లింలను బీసీల్లో చేర్చినట్టు కుంటి సాకులు చెబుతున్న మీరు గుజరాత్ లో, ఉత్తరప్రదేశ్ మొదలగు రాష్ట్రాల్లో ముస్లింలో ఉన్న బీసీలను గుర్తించి రిజర్వేషన్లు కల్పించలేదా అని ప్రశ్నించారు. బిజెపి ద్వంద నీతిని ఖండించి బిసి రిజర్వేషన్లు 42 శాతం కోసం పార్టీలకు అతీతంగా బీసీలు అంతా ఏకమై పోరాడేందుకు సమయం ఆసన్నమైందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# ఒక్క వాహనం 28 చలాన్లు

## - 8400 పెనాల్టీ కట్టించిన పోలీసులు

**సూర్య జగిత్యాల**



పోలీస్ శాఖ ద్వారా 28 చలాన్లు విధింపబడిన ఒక వాహనం కి సంబంధించి 8400 రూపాయల చలాను పెనాల్టీనీ వాహనదారు నుండి వసూలు చేశారు జగిత్యాల పోలీసులు. శుక్రవారం సాయంత్రం జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ పీ.కరుణాకర్ ఆదేశాల మేరకు జగిత్యాల టౌన్ ఎస్సై కే. కుమారస్వామి తన సిబ్బందితో జగిత్యాల పట్టణంలో గల పాత బస్టాండ్ ఏరియాలో వాహనా తనిఖీ చేస్తుండగా ఒక వాహనదారునీ యొక్క వాహనం తనిఖీచేయగా అతని యొక్క ద్విచక్ర వాహనం పైన 28 చలానాలు 8400/- రూపాయలు పెండింగ్ లో ఉండగా అట్టి పెండింగ్ చలానాలను క్లియర్ చేసుకోమని వాహనదారుడు కి తగిన విధంగా కౌన్సిలింగ్ చేయగా వాహనదారుడు అట్టి పెండింగ్ చలానాలను ఫైన్ అమౌంట్ కట్టి క్లియర్ చేసినాడు. అట్టి వాహనదారునికి వాహనం నడుపుతున్నప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, వాహనంకు సంబంధించిన సరైన పత్రాలు అన్ని ఉండేలా చూసుకోవాలని వాహనదారుడికి తగు సూచనలు చేశారు.

# రామగుండం బల్దియాలో ఇద్దరు అధికారులు సరెండర్

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్.హనుమంత రావు నాయక్, సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్ ను జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు ప్రభుత్వానికి సరెండర్ చేస్తున్నట్లు జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రామగుండం బల్దియా కమిషనర్ జె.అరుణశ్రీ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చేపట్టాల్సిన పారిశుధ్య పనులను అమలు చేయడంలో నిర్లక్ష్యంతోపాటు తనకు కేటాయించిన డివిజన్లలో పారిశుధ్య సమస్యలను పరిష్కరించడంలో వైఫల్యం చెందినందుకు గానూ శానిటరీ ఇన్స్పెక్టర్ డి.కిరణ్ ను సరెండర్ చేశారు. అలాగే ప్రధాన మంత్రి ఆవాస్ యోజన మొబైల్ అప్లికేషన్ లో సకాలంలో డేటా అప్డేట్ చేయించడంలో పర్యవేక్షణ లోపం, టీయూఎఫ్ఐడీసీ తదితర పథకాలలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయించడంలో అలసత్వం ప్రదర్శించిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్.హనుమంత రావు నాయక్ ను కూడా సరెండర్ చేస్తూ ఆమె ఉత్తర్వులు జారీ చేశారు. వీరి స్థానంలో ఇద్దరు కొత్త అధికారులను నియమించాలని సంబంధిత శాఖల ఉన్నతాధికారులను కోరినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ చర్యలతో రామగుండం బల్దియాలోని అధికారులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ అరుణశ్రీ ఈ సందర్భంగా హెచ్చరించారు.



బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**సూర్య యైటింక్లైన్ కాలనీ**

భారతీయ జనతా పార్టీ 8వ కాలనీ మండల అధ్యక్షులు ఆకుల శశికుమార్ ఆధ్వర్యంలో రక్షా బంధన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా స్థానిక %=+%-2 జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య బీజేపీ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి రాఖీ కట్టి సన్మానించారు. అదేవిధంగా, బీజేపీ నాయకులు %+ఞఖ-2 ౹ఃషీ ౹శీఃఅ% పోలీస్ స్టేషన్ లోని సిబ్బందికి, రాఖీలు కట్టి “మీరు మాకు రక్ష, మేము మీకు రక్షా మనమంతా దేశానికి రక్ష అనే నినాదంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రక్షాబంధన్ మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం, 8వ కాలనీ జయ శంకర్ నగర్ లోని నల్లపోచమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో బీజేపీ నాయకురాలు కందుల సంధ్యారాణి , సీనియర్ నాయకులు మూకిరి రాజు, లక్ష్మీనగర్ మండల అధ్యక్షురాలు ఉరగొండ అపర్ణ, మహిళా మోర్చా నాయకురాలు మీనుగు మనోహర, ఆకుల కుమార్ గౌడ్, లింగం నాయక్, అయిలవేని అనిల్ కుమార్, %ాఖ% పాషా, దూడపాక కుమార్, జంజర్ల శ్రీనివాస్, కండె సాగర్, నాగేందర్, అంకం కుమార్, మంద సాయి ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు కంటి వెలుగునిస్తున్న శ్రీ వైద్య ఫౌండేషన్ మంథని

## - శ్రీ వైద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన

**సూర్య మంథని**




పెద్దపల్లి జిల్లా మంథని మండలం గాజులపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ సుధాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.శ్రీ వైద్య ఫౌండేషన్ సహకారంతో గ్రామస్తులకు షుగర్, బీపీ రోగ నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేశారు. అలాగే కరీంనగర్ సన్ రైస్ ఆసుపత్రి వైద్య సిబ్బంది డా, మేఘన గ్రామస్తులకు ఉచితంగా గుండె పరీక్షలు, చేసి అవసరం ఉన్నవారికి ఉచిత మందుల పంపిణీ చేయడం జరిగింది.మంథని లోని పటేల్ ఐ కేర్ ఆస్పత్రి వారు ఉచితంగా కంటిపరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి కంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేయిస్తామని పేర్కొన్నారు. నిరుపేద ప్రజల ఆరోగ్య సమస్యలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న, శ్రీ వైద్య ఫౌండేషన్, అలాగే సన్ రైస్ ఆసుపత్రి యాజమాన్యానికి మాజీ సర్పంచ్ సుధాకర్ మరియు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వైద్య ఫౌండేషన్ చైర్మన్ బుద్ధార్తి సతీష్ కుమార్ , సన్ రైస్ ఆసుపత్రి ఆసుపత్రి , మార్కెటింగ్ మేనేజర్ రాజేందర్, మార్కెటింగ్ ఎక్యూటివ్ తిరుపతి, డాక్టర్ మేఘన, ఆసుపత్రి మార్కెటింగ్ కోఆర్డినేటర్స్ సతీష్ , ఫార్మసిస్ట్ నర్సింగ్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గ్రీన్ వుడ్ లో ముందస్తు రాఖీ పండుగ

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలంలోని శ్రీ గ్రీన్ వుడ్ పాఠశాలలో అన్నదమ్ముల, అన్నాచెల్లెళ్ల బంధాన్ని ప్రతిబింబించే విధంగా రాఖీ పండుగ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ మహేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో సాంప్రదాయాల పట్ల గౌరవం,మానవీయ విలువలు పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని వివరించారు.



సింగిల్ విండో చైర్మన్ మేన్నేని రాజానర్సింగరావు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి, చొప్పదండి ఎమ్మెల్యే

**సూర్య కొడిమ్యాల**

కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామానికి చెందిన సింగిల్ విండో చైర్మన్ మెన్నేని రాజనర్సింగరావు తల్లి మెన్నేని ప్రేమలత మృతి చేందగా శు క్రవారం వారి ఇంటి వద్ద మాజీ మంత్రిమర్యులు టీ. జీవన్ రెడ్డి మైత్రి గ్రూప్స్ చైర్మన్ కొత్త జయపాల్ రెడ్డి తో కలిసి వారి చిత్ర పటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించిన చొప్పదండి శాసన సభ్యులు డా శ్రీ మేడిపల్లి సత్యం. వారి వెంట మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బోరు మోటర్ ఎత్తుకెళ్లిన దొంగలు

## - ఎస్సై వేముల లక్ష్మన్

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండలం బావు సింగ్ నాయక్ తండ గ్రామంలో గ్రామ పంచాయతి కీ సంబంధించిన బోరు మోటార్ ఎవరు గుర్తు తెలియని దొంగలు ఎత్తుక వెళ్ళారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. గ్రామాల్లో తెలియని వ్యక్తులు ఎవరైనా అనుమానం స్పదంగా కనబడిన, వచ్చినట్లు అయితే 8712656376 ,8499835160 సెల్ ఫోన్ నెంబర్ లకు ఫోన్ చేయగలరని ఎస్సై వేముల లక్ష్మన్ తెలిపారు . వీరి వెంట కానిస్టేబుల్ సాయి కుమార్ ఉన్నారు.

# ఉత్పత్తితో పాటు రక్షణకు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలి

## - డైరెక్టర్(ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కొప్పుల

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో ఉత్పత్తితో పాటు రక్షణకు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలని డైరెక్టర్(ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కొప్పుల వెంకటేశ్వర్లు సూచించారు. శు క్రవారం మణుగూరు డివిజన్ లో రక్షణ త్రైపాక్షిక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డైరెక్టర్(ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కొప్పుల వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సింగరేణి సంస్థలో ఉత్పత్తి తో పాటు రక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, రక్షణ లేకుండా ఎంత ఉత్పత్తి చేసిన అది నిరర్థకమని పేర్కొన్నారు. ఏరియాలో తీసుకుం టున్న రక్షణ చర్యలపై సమీక్షించి ఇకపై తీసుకోవలసిన చర్యలపై నిర్ణ యాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో జీఎంలు దుర్గం రాంచంద్రం, చింతల శ్రీనివాస్, ప్రాజెక్ట్ ఆఫీసర్ తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్, డిజిఎంఎస్, డిడిఎంఎస్, కార్మిక సంఘాల నాయకులు, రక్షణ అధికారులు, పాల్గొన్నారు.

